# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

GST No:-37ACDFM5465G1Z1





ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 14 | సంచిక : 295 | బుధవారం 22 -10 -2025 | పేజీలు : 12 | వెల-3






# శాంతిభద్రతలపై రాజీలేదు

-మిగతా 2లో

రాష్ట్ర ప్రయోజనాలే లక్ష్యంగా ముందుకు సాగండి

పోలీసులకు ముఖ్యమంత్రి పిలుపు.. అసాంఘిక శక్తులను ఏరి పారేయండి

'సోషల్' సైకోలపై ఉక్కుపాదం!.. రాజకీయ ముసుగులో చిచ్చురేపేవారిని వదలొద్దు

వారు క్రిమినల్స్ కన్నా ప్రమాదకరం.. వ్యక్తిగత గొడవలకు కులం రంగు

ఆర్థిక నేరాలకు మతం రంగు.. ఫేక్ ప్రచారాలతో అలజడులకు కుట్ర

అటువంటి వారిని జైల్లో పడేయాలి.. మీకు పూర్తి అధికారాలు ఇస్తున్నా

పోలీసుల త్యాగాలతోనే ప్రశాంతత.. ప్రజల భద్రత మీదే.. మీ సంక్షేమం ప్రభుత్వానిది

పోలీసు అమరవీరుల సంస్మరణలో సీఎం చంద్రబాబు

'శాంతిభద్రతలపై రాజీ పడొద్దు.. రాష్ట్ర ప్రయోజనాలే లక్ష్యంగా ముందుకు సాగండి.. అసాంఘిక శక్తులను ఏరి పారేయండి.. మీకు పూర్తి అధికారాలు ఇస్తున్నా' అని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. పండగలు, పబ్బాల్లో కుటుంబాలను వదిలి సమాజ శ్రేయస్సు కోసం రాత్రింబవళ్లు పనిచేస్తూ ప్రాణాలు సైతం అర్పిస్తున్న పోలీసుల త్యాగాలు, బలిదానాల వల్లే సమాజం ప్రశాంతంగా ఉంటోందన్నారు. పోలీసు అమరవీరుల సంస్మరణ దినం (ప్రతి ఏటా అక్టోబరు 21న) సందర్భంగా పోలీసు శాఖ మంగళగిరి ఏపీఎస్పీ ఆరో బెటాలియన్ గ్రౌండ్స్‌లో నిర్వహించిన కార్యక్రమానికి సీఎం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పోలీసు దళాల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. హోం మంత్రి అనిత, సీఎస్ విజయానంద్, డీజీపీ హరీశ్‌కుమార్ గుప్తాతో కలిసి పోలీసు అమరులకు నివాళులర్పించారు. అనంతరం ప్రసంగించారు. కూటమి ప్రభుత్వంలో శాంతిభద్రతలపై నమ్మకంతో రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు వస్తున్నాయన్నారు. ఆ నమ్మకాన్ని నిలబెట్టుకునేలా సైబర్ నేరాల కట్టడిలో టెక్నాలజీ అందిపుచ్చుకుని పారిశ్రామికవేత్తలు, పెట్టుబడిదారులకు భరోసా కల్పించాల్సిన బాధ్యత పోలీసులపై ఉందని చెప్పారు. పోలీసుల పనితీరు, త్యాగాల వల్ల ఫ్యాక్షనిజం, నక్సలిజంపై విజయం సాధించామని.. ఇప్పుడు శేషాచలంలో ఎర్రచందనం, విశాఖ మన్యంలో గంజాయి స్మగ్లింగ్‌ను నిరోధించడంలోనూ వారి తీరు ప్రశంసనీయమని తెలిపారు. 'వ్యక్తిత్వ హననం నుంచి సమాజంలో చిచ్చు పెట్టేవరకూ సోషల్ మీడియాను ఉపయోగించి.. రాజకీయ ముసుగులో విధ్వంసం సృష్టించే కుట్రలకు పాల్పడుతున్న వారిపై కఠినంగా వ్యవహరించాలి. వ్యక్తిగత గొడవలకు కులం రంగు పులుముతారు.. ఆర్థిక వ్యవహారాలకు సంబంధించిన నేరాలకు మతం రంగు పూస్తారు.. ఫేక్ ప్రచారాలతో అలజడులకు కుట్ర చేస్తున్నారు.. అటువంటి వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించకుండా జైల్లో పడేయాలి' అని చెప్పారు. గత ప్రభుత్వం పోలీసుల్ని పూర్తిగా విస్మరించిందన్నారు. ఇప్పుడు తాము సరెండర్ లీవ్‌లు ఇస్తున్నామని.. ప్రమాద బీమా కల్పిస్తున్నామని.. పోలీసుల పిల్లలకు స్కాలర్‌షిప్పులు ఇస్తున్నామని తెలిపారు. వైద్య సేవలకు రూ.33 కోట్లు విడుదల చేశామని.. మరణించిన 171 మంది పోలీసులకు బీమా కింద రూ.23 కోట్లు అందించామని చెప్పారు. ఇటీవలే 6,100 కానిస్టేబుల్ పోస్టులు భర్తీ చేశామని గుర్తుచేశారు. పదోన్నతులు ఇస్తున్నామని..



## భీమవరం డీఎస్పీపై పవన్ సీరియస్

పేకాట, జూదాలకు జయసూర్య ప్రోత్సాహం

పశ్చిమ ఎస్పీతో ఫోన్లో మాట్లాడిన డిప్యూటీ సీఎం

తర్వాత డీజీపీతోనూ.. నివేదిక ఇవ్వాలని సూచన

తనకు అందిన ఫిర్యాదులు హోం మంత్రికి

విచారణకు ప్రభుత్వ ఆదేశాలు?

నివేదిక రాగానే జయసూర్యపై చర్యలు!

2లో

## జపాన్ కొత్త ప్రధానికి మోదీ శుభాకాంక్షలు

జపాన్ నూతన ప్రధానిగా సనే తకాయిచి ఎన్నిక

తకాయిచికి శుభాకాంక్షలు తెలిపిన ప్రధాని నరేంద్ర మోదీ

భారత్-జపాన్ బంధాన్ని మరింత బలోపేతం చేద్దామని పిలుపు

2లో



## ఆస్ట్రేలియాతో ఆక్వా బంధం



ప్రపంచవ్యాప్త నెట్ వర్కింగ్‌కు సహకరించండి

ఆధునిక పరిజ్ఞానాన్ని అందించండి.. ఆస్ట్రేలియా 'సీఫుడ్' ప్రతినిధులకు లోకేశ్ వినతి

వివిధ కంపెనీలతో వరుస భేటీలు.. విశాఖ పెట్టుబడిదారుల సదస్సుకు ఆహ్వానం

సత్వర అనుమతులు, ప్రోత్సాహకాలు..

హెచ్ఎస్‌బీసీ సీఈవో బృందంతో భేటీలో లోకేశ్

న్యూసౌత్‌వేల్స్, వెస్టర్న్ సిడ్నీ వర్సిటీల సందర్శన..

స్మార్ట్ ఫార్మింగ్, నైపుణ్యాభివృద్ధికి సహకరించాలని వినతి.. పారమట్టా మేయర్, న్యూసౌత్‌వేల్స్ ప్రీమియర్‌తో భేటీ

# వివాదాస్పదులపై వేటు

2లో

విశాఖ డీఆర్వో, ఆర్డీవోపై చర్యలు

జీఏడీకి అటాచ్ చేస్తూ దీపావళి రోజు ఉత్తర్వులు

ఆర్డీవో శ్రీలేఖ కొంపముంచిన ఒంటెద్దు పోకడలు

సర్వీస్ ఫైల్ తొక్కిపెట్టారని డీఆర్వోపై వ్యతిరేకత

కలెక్టర్, జేసీ కాల్స్, మెసేజీలకు స్పందించని వైనం

ప్రతి సోమవారం జరిగే ప్రజా స్పందనకూ గైర్హాజరు

పత్రికల్లో కథనాలతో తీవ్రంగా పరిగణించిన ప్రభుత్వం



## నేడు దుబాయ్‌కి చంద్రబాబు



మూడు రోజుల యూఏఈ పర్యటనకు సీఎం బృందం

విశాఖ సదస్సుకు పారిశ్రామికవేత్తలకు ఆహ్వానం

దుబాయ్, అబుధాబిల్లో 25 సమావేశాలు.

దుబాయ్‌లో రోడ్‌షోలో పాల్గొననున్న చంద్రబాబు

చివరిరోజు తెలుగు ప్రవాసీలతో సమావేశం

2లో

## భూమనకు తిరుపతి పోలీసుల నోటీసులు

తిరుపతి గోశాలలో గోవుల మృతి ఆరోపణలపై విచారణ

వెంటనే హాజరు కావాలని వర్సిటీ పోలీసుల ఆదేశం

అధికారుల నిర్లక్ష్యం వల్లే మరణాలని గతంలో భూమన విమర్శ

2లో





## ఏ సమస్య ఉన్నా నేరుగా నాకే చెప్పాలి

కొండా దంపతులకు సీఎం రేవంత్ సూచన

దీపావళి రోజున ముఖ్యమంత్రితో వారి భేటీ

సమావేశంలో పాల్గొన్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, టీపీసీసీ చీఫ్ మహేశ్‌గౌడ్

తమ కూతురు సుస్మిత వ్యాఖ్యల పట్ల విచారం వ్యక్తం చేసిన కొండా దంపతులు

సున్నితమైన అంశాలపై మాట్లాడేటప్పుడు సంయమనం పాటించాలి: మహేశ్‌గౌడ్

2లో



## శ్రీవారి దర్శనాల పేరిట వసూళ్ల దందా

దళారీ ఖాతాలో

ఏడాదిలో రూ.కోటి

లావాదేవీలు.. అరెస్టు

2లో



# ముగిసిన జీఎస్టి సమావేశాలు

## బాణసంచాలతో ముగింపు

**బండి ఆత్మకూరు పల్లె వెలుగు అక్టోబర్ 21:** వస్తు సేవల పన్ను ( జి ఎస్ టి) ల విషయంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంస్కరణలను ప్రజలకు చేరవేయడమే ప్రధాన లక్ష్యంగా సాధారణ కుటుంబాలు చిన్న వ్యాపారులకు అందే ఫలాలు నేరుగా వారికి తెలియజేయాలని ఉద్దేశంతో తెలుగుదేశం పార్టీ నాయకులు మండలంలో 20 రోజుల పాటు ప్రత్యేకంగా సమావేశాలు నిర్వహించారు. శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు బండి ఆత్మకూరు మండలంలో తెలుగుదేశం పార్టీ నాయకులు భారతీయ జనతా పార్టీ జనసేన పార్టీకి చెందిన నాయకులందరూ సంయుక్తంగా గ్రామాలలో ర్యాలీలను నిర్వహించారు. వస్తు సేవల పన్ను ఆధారంగా ప్రజలకు వనగూరే ప్రయోజనాలను గురించి సమావేశాలలో ప్రజలకు వివరించారు. అక్టోబర్ నెల ఒకటవ తేదీ నుండి బండి ఆత్మకూరు మండలంలోని చిన్నదేవలాపురం, నారాయణపురం, సంత జుటూరు, పెద్దదేవలాపురం, భోజనం,పరమటూరు, పార్నపల్లి, కాకనూరు, ఎర్రగుంట్ల,ఏ కోడూరు,బి కోడూరు, కడమల కాలువ, వెంగళరెడ్డిపేట, సింగవరం, సోమయాజులపల్లి, జి లింగాపురం, రామాపురం, గాలి చెన్నయ్యపాలెం, గ్రామాలలో సభలను నిర్వహించారు. జీఎస్టీ సంస్కరణల కారణంగా అటువైద్య విభాగంలో కూడా అనేక విధాలుగా ప్రయోజనాలు చేకూరుతాయని ప్రజలకు వివరించారు. బండి ఆత్మకూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఉమ్మడి నాగ క ృషా?రెడ్డి సారథ్యంలో గ్రామాలలోని తెలుగుదేశం పార్టీ క్లస్టర్లు బూత్ కన్వీనర్లు పార్టీలకు చెందిన నాయకులు దిగ్విజయంగా సమావేశాలను నిర్వహించారు. కర్నూలు కడప కాలువ చైర్మన్ బన్నూరు రామలింగారెడ్డి సైతం బండి ఆత్మకూరు మండలంలో జీఎస్టీ సంస్కరణల సమావేశాలలో పాల్గొన్నారు. పేద ప్రజల సంక్షేమానికి అభివ ృద్ధి కొరకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తో పాటు శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి క ృషి చేస్తున్నారని ప్రజలకు చాటిచెప్పారు.




కార్యక్రమం ముగింపు రోజు బండి ఆత్మకూరులో బాణసంచాలను పేల్చి వస్తు సేవల పన్ను సంస్కరణ సంబరాలను నిర్వహించి పార్టీ పట్ల తమ అభిమానాన్ని చాటుకున్నారు. సమావేశాలలో మహిళలు సైతం పెద్ద ఎత్తున పాల్గొనడం పెద్ద విశేషం కాగా, సమావేశాలలో పాల్గొన్న కూటమి నాయకులందరికీ పార్టీ మండల అధ్యక్షుడు ముమ్మడి నాగక ృషా?రెడ్డి క ృతజ్ఞతలను తెలియజేశారు.

## కలసపాడు ఎస్పీజీ పరిశుద్ధ పేతురు, పరిశుద్ధ పౌలు ఆలయ 138వ వార్షికోత్సవం ఏర్పాట్లపై సర్వసభ్య సమావేశం

**కలసపాడు, అక్టోబర్ 21 (పల్లె వెలుగు):**పరిశుద్ధ పేతురు, పరిశుద్ధ పౌలు ఆలయ 138వ వార్షికోత్సవ (తిరునాళ్ళు) వేడుకలు డిసెంబర్ 2, 3 తేదీల్లో ఘనంగా జరగనున్న నేపథ్యంలో ఏర్పాట్లపై సర్వసభ్య సమావేశం చర్చి ఆవరణంలో జరిగింది.డీనరీ చైర్మన్ రెవరెండ్ ఎం. ఆనంద్ బాబు ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో బిషప్ రైట్. రెవరెండ్ కె. సంతోష్ ప్రసన్న రావు, వైస్ ప్రెసిడెంట్ రెవరెండ్ ఎం. రాజేంద్ర బాబు, అసోసియేట్ ట్రెజరర్ రెవరెండ్ బి. సామ్యూల్ బాబు, రెవరెండ్ ఎస్. ఆశిష్ గాబ్రియెల్ బాబు, రెవరెండ్ ఏ. జాన్సన్ విజయ్ కుమార్ బాబు, రెవరెండ్ పి. అనిల్ పాల్ చక్రవర్తి బాబు తదితరులు పాల్గొన్నారు.సమావేశంలో క్లుప్త దైవ సందేశాన్ని రెవరెండ్ ఏ. జాన్సన్ విజయ్ కుమార్ బాబు అందించారు. ఈ సందర్భేగా బిషప్ రైట్. రెవరెండ్ సంతోష్ ప్రసన్న రావు మాట్లాడుతూ,“138వ ప్రతిష్ట పండుగ దైవ



ప్రణాళికతో దేవునికి మహిమకరంగా జరగాలని, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగిన ఏర్పాట్లు చేయాలి” అని సూచించారు. వర్షం వచ్చినా భక్తులు తడవకుండా ఉండేందుకు పెద్ద జర్మన్ టెంట్ ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ ప్రతిష్ట పండుగకు ఇంచార్జిగా రెవరెండ్ ఎం. రాజేంద్ర బాబును నియమించారు. ప్రభుత్వ పర్మిషన్లు, వాహనాల పార్కింగ్, పోలీస్ సెక్యూరిటీ, విద్యుత్, త్రాగునీరు, ట్రాఫిక్ నియంత్రణ, ప్రచారం, అంగళ్ళు, పెయింటింగ్, స్నానపు గదులు, తలనీలాలు వంటి అంశాలపై చర్చించారు. తలనీలాల వేలంపాట కూడా ఈ సందర్భేగా నిర్వహించారు.గుడి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం, గుడిప్రతిష్టకు సంబంధించిన పనుల కోసం కన్వీనర్లను నియమించారు. ఈ కార్యక్రమంలో చర్చి కమిటీ సభ్యులు, సంఘ సభ్యులు, స్త్రీలమైత్రి సభ్యులు, రెవరెండ్ ఆర్థర్ ఇన్మన్, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నంద్యాల సమద్ కు మరో పురస్కారం.

## “ధార్మిక సేవా రత్న” ప్రదానం చేసిన భారతీయ సాహిత్య అనువాద ఫౌండేషన్.

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.** నంద్యాల జమాఅతె ఇస్లామీ హింద్ అధ్యక్షులు షేక్ అబ్దుల్ సమద్ కి భారతీయ సాహిత్య అనువాద ఫౌండేషన్ ఆధ్వర్యంలో దీపావళి పర్వదిన సంధరానే జాతీయ లెజెండరీ పురస్కారాలు–2025 , “ధార్మిక సేవా రత్నా” ప్రదానం చేసారు. హైదరాబాద్, రవింద్రభారతిలో సంస్థ ఛైర్మన్ కళారత్న డా.బిక్కి క ృష? అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో తెలుగు విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొ డి.మునిరత్నం నాయుడు, ప్రముఖక ఆధ్యాత్మిక వేత్త, రిటైర్డ్ ఇన్కంటాక్స్ ప్రిన్సిపాల్ చీఫ్ కమీషనర్ వై.నర్సింహప్ప,ఐఆర్ఎస్‌బీ కంతమనేని శివశంకర్, రాజధాని ఫిల్మ్ చిత్రనిర్మాత, తెలుగువన్ వ్యవస్థాపకులు, వై ఎస్ ఆర్ శర్మ, ఆ.ప్రభ ఎడిటర్, డా.వాసిరెడ్డి మల్లేశ్వరి, గజల్ రచయిత్రి, డా.పి.విజయలక్ష్మి పండిట్ , డా.జల్లి విధ్యాధర్ ఐఆర్ఎస్ తదితరులు పాల్గొని రెండు తెలుగు రాష్ట్రాల్లో వివిధ రంగాల్లో






సేవలు చేసిన ప్రముఖులను గుర్తించి పురస్కారాలు ప్రదానం చేసారు. సమద్ కి ఇప్పటికే ఎన్టిఆర్ మెమోరియల్ ట్రస్టు ద్వారా ప్రశంసా పత్రం, మహాత్మా జ్యోతిరావు పూలె జీవితరత్నా సాఫల్య పురస్కారం , ఆంధ్రరత్నా, రాష్ట్ర ఉత్తమ పౌర సత్కారం, శ్రీ క ృష?దేవరాయ జాతీయ ఉత్తమ సేవా పురస్కారం, కరున సమయ సేవలకు పలు పురస్కారాలు పొంది ఉన్నారు. ముస్లిం రచయితల రాష్ట్ర ఉపాధ్యక్షులుగా సేవలు అందిస్తూ, పలు సాహితి సంస్థల పురస్కారాలు అందుకున్నారు. మూడు పుస్తకాలు ప్రచురించి ఇప్పటికి రచనా సాంగత్యం కొనసాగిస్తున్నారు. సమద్ కు రాష్ట్ర, జిల్లా మురసం నాయకులు ప్రముఖులు అభినందించారు.

## మ ృతిచెందిన లక్షనాయక్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి సిఐటియు.

**పల్లె వెలుగు నంద్యాల రూరల్.** అడవి జంతువుల కొరకు వేటగాళ్లు పెట్టిన విద్యుత్ తీగకు తగిలి ప్రమాద శాతం మరణించిన ప్రొటెక్షన్. లక్షా నాయక్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని సిఐటియు,ఆంధ్రప్రదేశ్ గిరిజన సంఘం నేతలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నంద్యాల జిల్లా నరసింహయ్య మీటింగ్ హాల్లో విలేకరుల సమక్షంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు ఏసురత్నం, ఆంధ్రప్రదేశ్ గిరిజన సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎం నరసింహ నాయక్ వారు మాట్లాడుతూ వెలుగోడు మండలం జమ్మి నగర్ తండాకు చెందిన కే లక్ష్మానాయక్ అడవి జంతువుల సంరక్షణ కొరకు పనిచేస్తున్న ప్రొటెక్షన్ లక్ష్మానాయక్ ఆదివారం నైట్ డ్యూటీలో ఉన్న ప్రొటెక్షన్ లక్ష్మానాయక్ అడవి జంతువుల చంపడానికి వేటగాళ్ల పెట్టిన విద్యుత్ తీగలు తగిలి ప్రమాద శాతం మరణించిన ప్రొటషన్ లక్ష్మణ్ నాయక్ కుటుంబానికి 20 లక్షలు ప్రభుత్వం ఎక్సగ్రేషన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆ కుటుంబానికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలి, వారి పిల్లలకు ప్రభుత్వమే చదువులు చదివించాలి, ఫారెస్ట్ అధికారులు ఇట్లాంటి ప్రమాదాలు జరగకుండా పూర్తి బాధ్యత తీసుకొని ప్రొటెక్షన్ వాచర్లకు రక్షణ కల్పించాలని మరియు ఇన్సూరెన్స్ సౌకరం కల్పించి వారిని కాపాడాలని డిమాండ్ చేశారు.



## లింగాపురం, పర మటూరులలో మహిళల అద ృశ్యం

**బండి ఆత్మకూరు పల్లె వెలుగు అక్టోబర్ 21:** ఇంట్లో కుటుంబ సభ్యులకు ఎవరికి చెప్పాపెట్టకుండా మహిళలు ఇల్లువిడిచి వెళ్ళిపోతూ ఉండటంతో కుటుంబ సభ్యులందరూ ఆందోళన చెంది విషయంగా మారుతుంది. ఎక్కడికి వెళ్లారో ఏమయ్యారో అంటూ కుటుంబ సభ్యులు, బంధువులు కలత చెందే పరిస్థితులు నెలకొంటూ ఉన్నాయి. బండి ఆత్మకూరు పోలీస్ స్టేషన్లో సోమవారం ఇరువురు మహిళలు అద ృశ్యమైనట్లుగా కేసులు నమోదు చేసినట్లు ఎస్సై జగన్మోహన్ పేర్కొన్నారు. లింగాపురం గ్రామానికి చెందిన మెట్ల సుంకన్న భార్య మెట్ల సింధు (29) అనే వివాహిత మహిళ ఈనెల 17వ



తేదీ న ఎవరికి చెప్పకుండా ఇల్లు విడిచి వెళ్లిపోయింది. తిరిగి ఆమె ఇంటికి రాలేదు. బంధువుల ఇల్లు చుట్టుపక్కల గ్రామాలలో వెతికినప్పటికీ ఎలాంటి ఆచూకీ లభించకపోవడంతో సింధు భర్త సుంకన్న బండి ఆత్మకూరు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన మేరకు కేసు నమోదు చేశారు. పరమటూరు గ్రామానికి చెందిన తిమ్మన్నగారి లక్ష్మీదేవి కుమార్తె మధుమతి (20) అనే అవివాహిత మహిళ ఆదివారం రాత్రి 9 గంటల సమయంలో ఇంటి నుంచి వెళ్లిపోయింది. ఆమె ఆచూకీ తెలియకపోవడంతో తల్లి లక్ష్మీదేవి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసింది. పరమటూరు గ్రామానికి చెందిన చాకలి వెంకటేశ్వర్లు అనే యువకుడితో వెళ్లిపోయినట్లుగా అనుమానం ఉందని పోలీస్ స్టేషన్లో లక్ష్మీదేవి ఫిర్యాదు చేసింది. ఈ మేరకు మహిళ అద ృశ్యమైనట్లుగా పోలీసులు కేసు నమోదు చేశారు. ఈనెల 8వ తేదీన గాలి చెన్నయ్యపాలెం గ్రామానికి చెందిన నీలి వినోదిని (21) అనే మహిళ ఇంటి నుండి వెళ్లిపోయింది. కాకనూరు గ్రామానికి చెందిన సంధ్య(18) అనే అవివాహిత మహిళ కూడా అదుశ్యమైనట్లుగా బండి ఆత్మకూరు పోలీస్ స్టేషన్లో కేసు నమోదు అయింది.

## సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేసిన ఎంపీ బస్తిపాటి నాగరాజు



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తున్నామని కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు అన్నారు...మద్దికెర మండలం ఎం.అగ్రహారం గ్రామానికి చెందిన కుక్కల సీతారామిరెడ్డి కి ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం కింద అందిన ఆర్థిక సహాయాన్ని ఎంపీ తన కార్యాలయంలో అందజేశారు... సీతారామిరెడ్డి క్యాన్సర్ సమస్యతో ఓ ప్రైవేట్ ఆసుపత్రి లో చికిత్స పొందాడు... అనంతరం వైద్య ఖర్చుల కోసం ఎంపీ నాగరాజును సంప్రదించి, ఆయన సిఫార్సు తో సీ.ఎం రీలీఫ్ ఫండ్ కి దరఖాస్తు చేసుకోగా రూ.6 లక్షలు మంజూరు అయ్యాయి...కాగా ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక సహాయం అందెందుకు సహకారం అందించిన ఎంపీ కి లబ్దిదారుడు క ృతజ్ఞతలు తెలిపారు...అనంతరం ఎంపీ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పేదల ప్రభుత్వం అని తెలిపారు...

## పోలీసు అమరవీరుల కుటుంబాలకు అండగా ఉంటాం..ఎంపీ బస్తిపాటి నాగరాజు



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** పోలీసు అమరవీరుల కుటుంబాలకు అండగా ఉంటామని కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు అన్నారు...కర్నూలు నగరంలో గల స్థానిక జిల్లా పోలీసు కార్యాలయంలోని పెరేడ్ మైదానంలో నిర్వహించిన పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవంలో రాష్ట్ర మంత్రి టీ.జి భరత్ తో కలిసి ఆయన పాల్గొన్నారు...ఈ సందర్భేగా ఎంపీ నాగరాజు అమరవీరుల స్థూపానికి ఘనంగా నివాళ్లు అర్పించారు... అనంతరం మంత్రితో కలిసి అమరవీరుల కుటుంబాల వారిని శాలువాలతో సన్మానించి సత్కరించారు...ఈ సందర్భేగా ఎంపీ మాట్లాడుతూ విధి నిర్వహణలో ప్రాణ త్యాగాలు చేసిన పోలీసు అమరవీరుల త్యాగాలు చిరస్మరనీయమన్నారు... మనకు రక్షణ కల్పిస్తూ ప్రాణాలు కోల్పోయిన పోలీసుల ధైర్యసాహసాలు, త్యాగాలను గుర్తించుకోవడంతో పాటు గౌరవించుకోవడం అందరి బాధ్యత అన్నారు...ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి కాబర్థి, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ,జిల్లా జాయింట్ కలెక్టర్ నూరుల్, పోలీసు అధికారులతో పాటు పోలీస్ అమరవీరుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు..

## రైలు ప్రమాదంలో గుర్తుతెలియని వ్యక్తి మ ృతి



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** కర్నూలు జిల్లాలో విషాదకర ఘటన చోటుచేసుకుంది. దుపాడు మరియు కర్నూలు రైల్వే స్టేషన్ల మధ్య గల హ్యాంగ్ ఔట్ హొటల్ వెనుక భాగమున ఈ రోజు (అక్టోబర్ 21, 2025) ఉదయం 08:50 గంటల సమయంలో జరిగిన రైలు ప్రమాదంలో సుమారు 35 నుండి 40 సంవత్సరాల మధ్య వయస్సు గల గుర్తు తెలియని వ్యక్తి మ ృతిచెందాడు. గుర్తుతెలియని రైలు కిందపడి ఈ ప్రమాదం జరిగినట్లు రైల్వే పోలీసులు తెలిపారు.

**మ ృతుడి ఆనవాళ్లు:** మ ృతిచెందిన వ్యక్తిని గుర్తించేందుకు రైల్వే పోలీసులు ఈ కింది ఆనవాళ్లను తెలియజేశారు: **వస్త్రధారణ:** క్రీమ్ రంగు హాఫ్ హ్యాండ్ షర్ట్, ముదురు ఎరుపు (మారూన్) రంగు షార్ట్ ధరించి ఉన్నాడు. **పచ్చబొట్టు (టాటూ):** కుడి చేతి మణికట్టుపై “సులోచన” అనే అక్షరాలతో కూడిన పచ్చబొట్టు ఉంది. **శారీరక లక్షణాలు:** ఎత్తు: 5 అడుగులు 5 అంగుళాలు. వర్ణం: చామనచాయ. **జుట్టు/గడ్డం:** గడ్డం మరియు మీసాల వెంట్రుకలు సుమారు ట1ఊట2ఊ అంగుళం పొడవుతో నలుపు, తెలుపు రంగులు కలిపి ఉన్నాయి. తల వెంట్రుకలు సుమారు 2 అంగుళాల పొడవుతో నలుపు, తెలుపు రంగులు కలిపి ఉన్నాయి.మృతునికి సంబంధించిన వివరాలు తెలిసినవారు, దయచేసి కింది రైల్వే పోలీసు అధికారులను సంప్రదిం చగలరు: యం. శ్రీనాథ్ రెడ్డి, ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ (రైల్వేలు), కర్నూలు 9908889696, 9030481295, 9985937035 డి. నూర్ బాషా, స్టేషన్ హౌస్ ఆఫీసర్, కర్నూలు

## శ్రీశైలం ఘాట్ రోడ్డులో కారు-బస్సు ఢీ





**పల్లె వెలుగు శ్రీశైలం ప్రాజెక్టు...** నంద్యాల జిల్లా శ్రీశైలం ఘాట్ రోడ్డులో కారు – బస్సు ప్రమాదవశాత్తు ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో శ్రీశైలం నుండి విజయవాడ వైపునకు వెళ్తున్న ఆర్టీసీ సూపర్ లగ్జరీ బస్సు,బెంగళూరు నుంచి మల్లన్న దర్శనానికి వస్తున్న కారు శ్రీశైలం క్షేత్రానికి కూటవేత్త దూరంలో ఉన్న శిఖరేశ్వరం మొదటి టర్నింగ్ వద్ద ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ఘటనలో కారులోని నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు 108 వాహనానికి సమాచారం అందించారు. గాయపడిన వ్యక్తులను 108 వాహనంలో సున్నిపెంట ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం నిమిత్తం వారిని కర్నూలుకు తరలించినట్లు వైద్యాధికారులు తెలిపారు. ఘటనపై స్థానిక పోలీస్ అధికారులు కేసు నమోదు చేసి విచారణ చేస్తామని తెలిపారు. ఘటనపై పోలీస్ అధికారులు స్పందిస్తూ ఘాట్ రోడ్డులో నెమ్మదిగా ప్రయాణించడం మంచిదని రానున్న కార్తీకమాస ఉత్సవాలకు తరలి వచ్చే భక్తుల వాహనాల రద్దీలను గుర్తుంచుకొని వాహనదారులు జాగ్రత్త పడాలని తెలిపారు.

## ఈనెల 23 నుండి ఆధార్ స్పెషల్ క్యాంపులు



**బండి ఆత్మకూరు పల్లె వెలుగు అక్టోబర్ 21:** బండి ఆత్మకూరు మండలంలో ఈనెల 23 నుండి ఆధార్ కార్డులకు సంబంధించి స్పెషల్ క్యాంపులను నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో గాయత్రి సోమవారం ప్రకటన తెలిపారు. ఈనెల 23న బండి ఆత్మకూరు ఒకటవ సచివాలయంలోను, 24న బండి ఆత్మకూరు రెండవ సచివాలయంలోనూ, 25న ఈర్నపాడు, 27న సంత జుటూరు, 28 నారాయణపురం, 29న సింగవరం, 30న లింగాపురం సచివాలయాల్లో స్పెషల్ క్యాంపులను నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఆయా సచివాలయాలలోని డిజిటల్ అసిస్టెంట్లు ఈ క్యాంపులో పాల్గొని ఆధార్ కార్డుల నమోదు చేస్తారని పేర్కొన్నారు. జీరో నుండి ఆరు సంవత్సరంలోపు ఐదు నుండి ఏడు సంవత్సరాలు లోపు 15 నుండి 17 సంవత్సరాల లోపు వయసు కలిగిన వారంతా గతంలో నమోదు చేసుకుని వారు తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని పేర్కొన్నారు. ఆయా గ్రామ పంచాయతీల కార్యదర్శులు సూపర్ వైజర్లుగా వ్యవహరిస్తారని ఆధార్ కార్డుల నమోదుకు సంబంధించి కార్యదర్శులు ముందుగానే గ్రామాలలో దండోరా వేయించి ప్రజలకు తెలియజేయాలని ఎంపీడీవో పేర్కొన్నారు

# నంద్యాల జిల్లాలో అమరవీరుల సంస్మరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహణ.





**విధి నిర్వహణలో ప్రాణాలను తృణప్రాయంగా భావించి ప్రజల శ్రేయస్సుకై ప్రాణాత్యాగం చేసిన పోలీసుల సేవలు మరువలేము.**

**దేశరక్షణలో సైనికులు, ప్రజాస్వామ్య శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసుల సేవలు అభినందనీయం.**

**విధి నిర్వహణలో ప్రాణ త్యాగం చేసిన పోలీసు అమరవీరులకు ఘనంగా నివాళులు.**

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. నంద్యాల జిల్లా బొమ్మలసత్రం వద్ద గల జిల్లా పోలీస్ కార్యాలయం నందు అమరవీరుల సంస్మరణ దినోత్సవ వేడుకలు జిల్లా ఎస్పీ సునీల్ షెరాన్ ఐపీఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియా ఐఏఎస్ మరియు %×××% ఏ డి జె అమ్మన్నరాజు హాజరైనారు. ముందుగా పెరేడ్ కమాండర్ జి.బాబు వద్ద నుండి జిల్లా కలెక్టర్ మరియు ఎస్పీ గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం ఏ ఆర్ డిఎస్పీ శ్రీనివాసరావు విధి నిర్వహణలో మరణించిన వారి వివరాలను అందరికీ తెలియజేశారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ రాజకుమారి గినియా ఐఏయస్ మాట్లాడుతు సమర్థవంతంగా విధులు నిర్వహిస్తూ అమరులైన మన పోలీసు వీరులను స్మరించుకోవడం ఎంతైనా గర్వించదగ్గ విషయమని తెలియజేశారు. పోలీసు ఉద్యోగం అనేది అత్యంత కష్టతరమైనది ఎందుకనగా పోలీస్ విధులకు పగలు,రాత్రి ఎండ వాన చలి అనే తేడాలు ఉండవు అనునిత్యం వారు విధులు తప్పనిసరిగా నిర్వహించవలసి ఉంటుంది అందుకే ఇది చాలా కష్టంతో కూడుకున్నదని అన్నారు. అంతేకాక పోలీసులు సమాజంలో శాంతిభద్రతలను కాపాడుతూ ప్రజలకు రక్షణ కల్పిస్తూ అదే విధంగా శారీరకంగా మానసికంగా వారి ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ సమర్థవంతంగా విధులు నిర్వహించవలసి ఉంటుందని అన్నారు. మరియు కుటుంబ బాధ్యతలను తీసుకొని పిల్లల విద్యలో వారికి మంచి భవిష్యత్తు ఇచ్చేందుకు కృషి చేయవలసి ఉంటుందని , అంతేకాక సమాజానికి ఒక గైడ్ లాగా మరియు శాంతిభద్రతలను సమర్థవంతంగా నిర్వహించేలా కృషి చేయాలని కోరారు. యువతకు మార్గదర్శకంగా నిలవాలి టెక్నాలజీ పెరిగిపోతున్న సందరరేలో సైబర్ క్రైమ్ నిర్వహించి అంతకు మించిన టెక్నాలజీని వినియోగించుకునేందుకు కృషి చేయాలి ఫ్రెండ్లీ పోలీసింగ్ ను సమర్థవంతంగా నిర్వహించాలి. స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులు సమస్యలను ఓపికతో విని వాటిని సమర్థవంతంగా పరిష్కరించాలి. అందువల్లనే పోలీస్ ఉద్యోగం అనేది అత్యంత కష్టంతో కూడుకున్నటువంటిది అని ఈ సందరరేగా తెలియజేయడం జరుగుతుంది. కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించి సంవత్సరం నాలుగు నెలలపాటు జిల్లాలో సమర్థవంతంగా విధులు నిర్వహించడానికి పోలీసులు సహకరించిన విధానం వారు విధులలో చేసిన కృషి ఎంతో గొప్పదన్నారు. ఈ సందరరేగా జిల్లా ఎస్పీ సునీల్ షెరాన్ ఐపిఎస్ మాట్లాడుతూ పోలీసులు ప్రతిరోజు ఎండ వాన చలి పగలు రాత్రి అనే తేడా లేకుండా వారికి కేటాయించిన విధులు నిర్వహిస్తూ కుటుంబానికి దూరంగా ఉండి పోలీస్ విధులు నిర్వహించడం అత్యంత కష్టతరమైనదని తెలిపారు. సమాజంలో ప్రజలను భయభ్రాంతులకు గురిచేసే సంఘవిగ్రహ శక్తులను అరికట్టేందుకు మరియు శాంతిభద్రతలను సమర్ధవంతంగా నిర్వహించేందుకు పోలీసులు చేసే సేవ చాలా అనిర్వచనీయమైనదని గత రెండు రోజుల ముందు ప్రాణాలను పణంగా పెట్టి విధి నిర్వహణలో అమరుడైన హైదరాబాద్ కు చెందిన కానిస్టేబుల్ ను ఈ సందరరేగా గుర్తు చేసుకున్నారు. అందువల్లనే పోలీస్ ఉద్యోగం అన్నది చాలా కష్టంతో కూడుకున్నదని ఈ సందరరేగా తెలియజేయడం జరుగుతుందన్నారు.

1959 అక్టోబరు 21 వ తేదీన భారత్ – చైనా సరిహద్దు లధఖ్లోని హాట్ స్ప్రింగ్ వద్ద పహారాలో ఉన్నటువంటి 10 మంది సి.ఆర్.పి.ఎఫ్ జవానులపై చైనా చొరబాటుదారులు దాడి చేయగా ధైర్యసహసాలతో వారిపై ప్రతి దాడి చేస్తూ తమ చివరి రక్తపుబొట్టు వరకు పోరాడి వీరమరణం పొందినారు. స్వాతంత్ర్యం తరువాత దేశభద్రత కోసం పోలీసులు ప్రాణాలు అర్పించిన మొట్టమొదటి సంఘటన అన్నారు . అప్పటి నుండి ప్రతి సంవత్సరము విధినిర్వహణలో మరణించిన పోలీసువారి జ్ఞాపకార్థం అక్టోబర్ 21వ తేదిన పోలీసు అమరవీరుల సంస్మరణ దినముగా జరుపుకొనుచున్నాము. పోలీసు అమరవీరులను ఆదర్శంగా,స్ఫూర్తిగా తీసుకుంటూ అమరవీరుల కుటుంబాలకు అండదండగా ఉన్నాము. అమరవీరుల కుటుంబ సభ్యులతో మాట్లాడి, వారి సమస్యలను పరిష్కరించడము మరియు వారి కష్టాలకు అండగా నిలుస్తున్నామన్నారు. ఈ సందరరేగా %×××% అడిషనల్ డిస్ట్రిక్ట్ జడ్జి గారైన అమ్మన్నరాజు మాట్లాడుతూ విధినిర్వహణలో అమరులైన పోలీసు సోదరులకు స్మరించుకోవడం వారి కుటుంబ సభ్యులను సన్మానించడం ఎంతో గర్వించదగ్గ విషయమని తెలియజేస్తూ దేశాన్ని కాపాడేందుకు సైనికులు ఎలా నిరంతరం తన ప్రాణాలను సహితం లెక్కచేయకుండా విధులు నిర్వహిస్తున్నారు. అలాగే సమాజంలో ప్రజల ధన,మాన ,ప్రాణలకు రక్షణ కల్పిస్తూ ప్రజలు తమ ఇళ్లలో సుఖంగా నిద్రించడానికి మేమున్నాము అన్న భరోసా కల్పిస్తున్నది మన పోలీసు సోదరులని నేను గర్వంగా చెప్పగలను. పోలీసు ఉద్యోగం అత్యంత కష్టమైనదని సమాజంలో చట్ట వ్యతిరేక శక్తులను అణిచివేసేందుకు కృషి చేస్తూ శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసులు చేస్తున్న సేవ ఎంతో గొప్పదని అన్నారు. సమాజంలో సోషల్ మీడియా ప్రభావం అధికం కావడం వలన పోలీసులు వారి విధి నిర్వహణలో ఒత్తిడికి గురవుతూ విధులు నిర్వహించడం అత్యంత కష్టతరమైనదన్నారు.





# మా నాన్న మాకు కావాలి

# బైచిగిరి ఎంపీటీసీ కిడ్నాప్?

**కిడ్నాప్ లో సూత్రధారులు కపటి మహాదేవ్, శ్రీనివాస్ ఆచారి**




ఆదోని అర్బన్ పల్లె వెలుగు అక్టోబర్ 21 ఆదోని నియోజకవర్గంలోని బైచిగిరి ఎంపీటీసీ నాగభూషణ్ రెడ్డి మూడు రోజుల నుంచి తమకు కనబడడం లేదని తనభార్య తన కూతురు మంగళవారం తాలూకా పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేశారు చేశారు ఎంపిటిసి భార్య కూతురు విలేకరులతో మాట్లాడుతూ మాకు మా నాన్న మూడు రోజులు నుంచి కనబడం లేదని అలాగే ఆయనకు ఆరోగ్యం బాగాలేదని అలాంటి వ్యక్తిని ఈ చెత్త రాజకీయ నాయకులు ఎందుకు కిడ్నాప్ చేశారో తెలియడం లేదని మా నాన్నకు ఏమైనా జరిగితే కూటమి ప్రభుత్వం మే బాధ్యత వహించాలన్నారు ఎంపీటీసీ అన్న రవీందర్ రెడ్డి మాట్లాడుతూ మా ఇంటి చుట్టూ శ్రీనివాసాచారి మూడుసార్లు తిరుగుతూమా తమ్మునికి ఫోన్ మిస్డ్ కాల్ ఇస్తూ ముందుగానే వేరే వారు బైచి గిరి క్రాస్ దగ్గర ఒక వాహనం నిలబెట్టి శ్రీనివాసచారి అనే వ్యక్తి మా తమ్ముడు ఇంటి దగ్గరకు వచ్చి బండి మీద ఎక్కించుకొని వెళ్లిపోయి బైచిగిరి క్రాస్ వద్ద ఉన్న వాహనంలోకి డ్రాప్ చేసి తిరిగి వచ్చి బండి తాళాలు మా మరదలు ఇచ్చి వెళ్ళాడని వారన్నారు మాకు మొత్తం శ్రీనివాస్ ఆచారి కపటి మహాదేవ మీదనే మాకు అనుమానం ఉందని ఆయన అన్నారు బైచిగిరి సర్పంచ్ మహదేవ్ మాట్లాడుతూ మా ఊరి ఎంపిటిసి అయినా నాగ భూషణం రెడ్డిని రాజకీయ కుట్రంగానే కిడ్నాప్ చేశారని వారు అన్నారు ఎంపిటిసి కి ఆరోగ్యం బాగలేదని, అలాగే భార్య , కూతురు చాలా భయపడు భయపడుతున్నారని ఆయనకు ఏమైనా జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారని వారన్నారు అలాగే ప్రజాస్వామ్యంలో ఇది పద్ధతి కాదన్నారు ఒక కుటుంబం బాధపడితే ఆ పాపం శాపం వారికే తలుగుతుందన్నారు ఆయనకు మూడు నెలల క్రితం ఆపరేషన్ జరిగిందని వారున్నారు భార్య పిల్లలకు కనీసం ఫోన్ ద్వారా అయినా మాట్లాడితే సంతోషపడతారు కదా అని వారన్నారు



# శ్రీశైలం కార్తీకమాసొత్సవాల ఏర్పాట్లపై ఈవో శ్రీనివాసరావు సమీక్ష సమావేశం

**అక్టోబర్ 22 నుంచి నవంబర్ 21 తారీకు వరకు కార్తీక మాసోత్సవాలు**

**కార్తీకమాసమంతా ఆర్జిత అభిషేకాలు గరాలేయ మరియు సామూహిక అభిషేకాలు నిలుపుదల**

**కార్తీకమాసంలో శ్రీశైలం మల్లన్న దర్శనాలు,ఆర్జితసేవలపై దేవస్థానం కీలక నిర్ణయం**




పల్లె వెలుగు శ్రీశైలం... నంద్యాల జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీశైలంలో కార్తీక మాసోత్సవాలు ప్రారంభం కానున్నాయి శ్రీశైలం మహాక్షేత్రంలో అక్టోబర్ 22 నుంచి నవంబర్ 21 వరకు కార్తీక మాసోత్సవాలు ఘనంగా జరగనున్నాయి కార్తీకమాసోత్సవాలను పురస్కంచుకుని ఈవో శ్రీనివాసరావు మాట్లాడుతూ సాధారణ భక్తుల సౌకర్యార్థం కార్తీకమాసమంతా కూడ గరాలేయ అభిషేకాలను, మరియు సామూహిక అభిషేకాలను పూర్తిగా నిలుపుదల చేయడం జరిగింది కాగా క్యూలైన్లలో భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు క్యు కాంప్లెక్స్లో అల్పాహారం,బిస్కెట్లు,మంచినీరు, నిరంతరం అందిస్తుండాలన్నారు అదేవిధంగా భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని లడ్డు ప్రసాదాలను సిద్ధంగా ఉంచుకోవాలన్నారు కార్తీక మాసంలో భక్తుల పుణ్యస్నానాలను ప్రాధాన్యత ఇస్తున్న కారణంగా పాతాళ గంగ వద్ద అవసరమైన ఏర్పాట్లన్నీ కూడా పకడ్బందీగా ఉండాలన్నారు పాతాళగంగ వద్ద సౌచాలయాల, నిర్వహణ పారిశుద్ధ్యం,లైటింగ్,గజఈత గాళ్లు నిపుణులు ఏర్పాట్లు అన్ని ఎటువంటి లోటు లేకుండా ఉండాలన్నారు ఈ సంవత్సరం నూతనంగా ప్రవేశపెట్టిన కోటి దీపోత్సవం మరియు తెప్పోత్సవం కార్యక్రమాల నిర్వహణ ప్రణాళిక బద్ధమైన ఏర్పాట్లు ఉండాలన్నారు గంగాధర మండపం నుంచి నంది మండపం వరకు కోటి దీపోత్సవానికి,పాతాళ గంగ వద్ద తెప్పోత్సవానికి అన్ని ఏర్పాట్లు ముందుగా పూర్తి చేయాలన్నారు క్షేత్రానికి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున రద్దీ రోజులు శని, ఆది,సోమవారాలు,పౌర?మి, ఏకాదశి,సెలవురోజులు మొత్తం 16 రోజుల పాటు శ్రీస్వామివారి స్పర్శదర్శనాలు,గరాలేయ అభిషేకాలు,సామూహిక అభిషేకాలు నిలపుదల చేస్తూ భక్తులందరికీ శ్రీస్వామివారి అలంకరణ దర్శనం మాత్రమే కలల్పించున్నట్లు ఈవో శ్రీనివాసరావు ప్రకటన ద్వారా తెలిపారు అలానే కార్తీకమాసం సాధారణ రోజులు మొత్తం 14 రోజులలో శ్రీస్వామివారి స్పర్శదర్శనాలు,సామూహిక అభిషేకాలను మూడు విడతలుగా నిర్వహించనున్నట్లు తెలియజేసారు అలానే అమ్మవారి అంతరాలయంలో భక్తులు నిర్వహించుకునే కుంకుమార్చన కూడా అమ్మవారి ఆశీర్వచన మండపంలో అందుబాటులో ఉంచమన్నారు అలానే కార్తీకమాసం భక్తుల రద్దీ రోజులలో 500 దర్శనం అందుబాటులో ఉన్న 500 టికెట్ పొందిన భక్తులకు కూడా శ్రీస్వామివారి అలంకార దర్శనానికి మాత్రమే అనుమతిస్తామని అలానే భక్తులు దర్శనం టిక్కెట్లను దేవస్థానం వెబ్సైట్లో ఆన్లైన్ ద్వారా పొందవచ్చునని ఆలయ ఈవో శ్రీనివాసరావు తెలిపారు.....

# చిన్న హరివాణం ఎస్ఎస్ ట్యాంకు కుప్పగల్లు ట్యాంక్ నుండి పైపులైన్లు వేయాలి - సిపిఎం డిమాండ్




ఆదోని రూరల్ పల్లె వెలుగు అక్టోబర్ 21 ఆదోని మండలంలోని చిన్న హరివాణం దగ్గర నిర్మించిన ఎస్ఎస్ ట్యాంకు నుండి పెద్ద హరివాణం సంతే కొల్లూరు గ్రామాలకు వెంటనే పైప్ లైన్ వేయాలని, అలాగే కుప్పగల్ ఎస్ఎస్ ట్యాంక్ నుండి పాండవగల్ వరకు అదనపు పైప్ లైన్ వేయాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కే వెంకటేశులు, మండల కార్యదర్శి కే లింగన్న మండల కార్యదర్శి వర్గ సభ్యులు బి వీరారెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో రెండు బృందాలుగా ఏర్పడి కుప్పగల్లు, మరియు చిన్న హరివాణం ఎస్ఎస్ ట్యాంకులను పరిశీలించారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ చిన్న హరివాణం దగ్గర ఎస్ ఎస్ ట్యాంకును ప్రారంభించి రెండు సంవత్సరాలు అవుతున్న పెద్ద హరివాణం సంతే కోడూరు గ్రామాలకు మాత్రం నేటికీ పైప్ లైన్ వేయలేదని తక్షణమే ఆ రెండు గ్రామాలకు పైప్లైన్ వేసి ఆ గ్రామాల ప్రజలకు త్రాగునీరు అందించాలని వారు డిమాండ్ చేశారు. అలాగే కుప్పగల్ ఎస్ ఎస్ ట్యాంక్ నుండి పాండవగల్ గ్రామం వరకు అదనపు పైప్ లైన్ వేయాలని, అలాగే మైక్రో ఫిల్టర్ ను తొలగించి ఫిల్టర్ బెడ్లను కొత్తగా ఏర్పాటు చేసి శుద్ధి చేసిన త్రాగునీరు అందించాలని, ఈ సమస్యపై ఎన్నిసార్లు అధికారులకు విన్నవించిన పట్టించుకోవడంలేదని ఇప్పటికైనా ప్రభుత్వం త్రాగునీటి సమస్య పరిష్కారానికి పై చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. సాగునీరు త్రాగునీరు సమస్యపై ఈ నెల 23వ తేదీన ఆదోనిలో సదస్సు నిర్వహిస్తున్నామని ఈ సదస్సులో ఆయా గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి వర్గ సభ్యులు రామాంజనేయులు, మండల కమిటీ సభ్యులు అయ్యన్న, నాయకులు తిక్కప్ప, లక్ష్మన్న, శాఖ కార్యదర్శి గోవిందు పార్టీ సభ్యులు హనుమంత రెడ్డి, రమేష్, హుసేని తదితరులు పాల్గొన్నారు.

# రాజన్న అభిమాని మోహన్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా మలికిరెడ్డి రాజగోపాల్ రెడ్డి జన్మదిన వేడుకలు.




పల్లె వెలుగు నంద్యాల రూరల్. ఎస్ ఆర్ బి సి కాలనీ పరివర్తనాల లైఫ్ సెంటర్ నందు రాజన్న జన్మదిన సందరరేగా పిల్లల సమక్షంలో కేక్ కటింగ్ అనంతరం పిల్లలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించి రాజన్న అభిమాని మోహన్ గౌడ్ శుభాకాంక్షలు తెలిపారు. నంద్యాల వైసిపి సీనియర్ నేత ప్రజా నాయకుడు మలికిరెడ్డి రాజగోపాల్ రెడ్డి జన్మదిన పురస్కరించుకొని ఎస్ ఆర్ బి సి కాలనీ పరివర్తనాల లైఫ్ సెంటర్ నందు రాజన్న జన్మదిన సందరరేగా పిల్లల సమక్షంలో కేక్ కటింగ్ అనంతరం పిల్లలకు లైఫ్ పరివర్తన సెంటర్లో నాన్ వెజ్ తో భోజన ఏర్పాటు చేయడం జరిగిందని, పిల్లల,మధ్య కేక్ కట్ చేసిన వైసిపి సీనియర్ నాయకులు మలికిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కు ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందరరేగా రాజన్న అభిమాని మోహన్ గౌడ్ మాట్లాడుతూ నంద్యాలలో రాజకీయాల్లో ఓ కమిట్మెంట్ ఉన్న నాయకుడు ఎవరైనా ఉన్నారు అంటే అది ముమ్మాటికి వైసీపీ నాయకుడు రాజగోపాల్ రెడ్డి అని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదని సొసైటీలో ప్రజల్లో కుల,మత రాజకీయ పార్టీలకు అతీతంగా మా రాజన్న స్నేహపూర్వకంగా నంద్యాల లో రాజకీయాలు చేస్తూ ప్రజలతో మెలుగుతున్నారని వ్యాపార లో మరియు రాజకీయంగా మరిన్ని ఉన్నత స్థానాలను అధిరోహించాలనిఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. ఎవరైనా తెలిసిన వారికి మాత్రమే అండగా నిలబడతామని కానీ మన ప్రజల మనిషి రాజన్న సాయం అని తన గడప తొక్కిన ప్రతి ఒక్కరికి లేదనకుండా సాయం చేయడం రాజన్న కుటుంబాని కే చెల్లిందని అటువంటి వారు రాబోయే కాలంలో వైసీపీ పార్టీలో ఉన్నతమైన పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మోహన్ గౌడ్ ,నలంద స్కూల్ మేనేజ్మెంట్ డైరెక్టర్ ఉత్తేజ్,ఆలిండియా యాత్ లీగ్ ఏఐవైఎల్ రాష్ట్ర కార్యదర్శి రాజునాయుడు, తదితర రాజన్న అభిమానులకు పాల్గొన్నారు.

# మహానందీశ్వరుని సేవలో ఆర్డీవో పూజలు..

మహానంది, పల్లె వెలుగు మహానంది పుణ్యక్షేత్రంలో నంద్యాల ఆర్డీవో విశ్వనాథ్ కుటుంబ సమేతంగా పూజలు చేశారు. మంగళవారం వీరికి ఆలయ ఏఈవో మధు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. కామేశ్వరి దేవి సహిత మహానందీశ్వర స్వామి అమ్మవార్లను దర్శించుకుని అభిషేకం, కుంకుమార్చన పూజలు చేశారు. పూజల అనంతరం వేద పండితులు వేద ఆశీర్వచనాలు చేసి, తీర్థప్రసాదాలు అందజేశారు.



# అమరవీరుడు, స్వాతంత్ర్య సమరయోధుడు

## అష్ఫాఖుల్లా ఖాన్ (1900-1927) (125వ జయంతి సందర్భంగా)

**నంద్యాల ప్రతినిధి. అక్టోబర్ 21. పల్లె వెలుగు** :మాత ృభూమి స్వాతంత్ర్య సంగ్రామంలో ఉరికంబం ఎక్కిన అమరవీరుడు అషాఫ్ఖుల్లా ఖాన్ (1900–1927).మాత ృభూమి విముక్తి కోసం ప్రాణాలను త ృణప్రాయంగా భావించి బ్రిటిష్ వలస పాలకులపై విప్లవ శంఖారావం పూరించిన అషాఫ్ఖుల్లాఖాన్ 1900 అక్టోబర్ 22న ఉత్తరప్రదేశ్ రాష్ట్రం, షాజహాన్‌పూర్ లోని సంపన్న జమీందారి కుటుంబంలో జన్మించారు. తల్లితండ్రులు మజహరున్నిసా బేగం, షఫీఖుల్లాఖాన్. చిన్ననాటి నుండే మంచి చదువరి అయిన తల్లి నుండి సాహిత్యాభిలాష పెంచుకున్న అషాఫ్ ఉర్దూ కవిగా రూపొందారు. ఉన్నత పాఠశాలలోని ఎనిమిదవ తరగతి విద్యార్థిగా ప్రభుత్వ వ్యతిరేక కార్యక్రమాలలో పాల్గొన్న ఆయన పరాయి పాలకుల పట్ల గల వ్యతిరేకతను తన కవితల్లో వ్యక్తంచేశారు. విప్లవోద్యమం పట్ల ఆకర్షితుల్కెన ఆయన 'హిందూస్థాన్ రిపబ్లికన్ అసోసియేషన్' అధ్యక్షులు రాంప్రసాద్ బిస్మిల్ పరిచయం కోసం పరితపించారు. ఆర్యసమాజానికి చెందిన బిస్మిల్ తొలుత విప్లవ సంఘంలో అషాఫ్‌కు సభ్యత్వం ఇవ్వడానికి సంశయించారు. అషాఫ్ పట్టుదల, విప్లవోద్యమం పట్ల గత నిబద్ధత వలన 'హిందూస్థాన్ రిపబ్లికన్ అసోసియేషన్'లో ఆయనను చేర్చుకోక తప్పలేదు. బిస్మిల్ నేత



ృత్వంలో జరిగిన పలు యాక్షన్‌లలో అషాఫ్ చురుగ్గా పాల్గొన్నారు. విప్లవ సంఘానికి ఆయుధాల సమీకరణకు ధనం అవసరం కాగా ప్రభుత్వ ఖజానాను తెస్తున్న రైలు నుండి ధనాన్ని కొల్లగొట్టేందుకు బిస్మిల్ పథకం రూపొందించారు. ఈ పథకం పట్ల అషాఫ్ తొలుత అయిష్టత వ్యక్తంచేస్తూ ప్రభుత్వ ఖజనాను అపహరిస్తే ఆంగ్ల ప్రభుత్వం సర్వశక్తులతో విప్లవోద్యమం మీద విరుచుక పడగలదని, బాల్యావస్థలో నున్న విప్లవోద్యమం కోలుకోలేనంత దెబ్బ తినగలదని అషాఫ్ హెచ్చరించారు. చివరకు ప్రజాస్వామిక సిద్ధాంతం పట్ల గౌరవం గల ఆయన సహచరుల మెజారిటీ నిర?యానికి సమ్మతి తెలిపారు. 1925 ఆగష్టు 9న కాకోరి గ్రామం మీదుగా వెళ్ళే మెయిల్‌లో తరలిస్తున్న ప్రభుత్వ ఖజానాను కైవసం చేసుకునేందుకు రూపొందిన పథకాన్ని విజయవంతం చేయడంలో అషాఫ్ ప్రధాన పాత్రను నిర్వహించారు. ఆ సంఘటనతో ఒక్కసారిగా ఖంగుతిన్న బ్రిటిష్ ప్రభుత్వం విప్లవకారుల మీద విరుచుకపడిరది. 'హిందూస్థాన్ రిపబ్లికన్ అసోసియేషన్' సభ్యుల అరెస్టులు సాగించింది. అషాఫ్ఖుల్లా ఏడాదిపాటు అజ్ఞాత జీవితం గడిపిన పిదప స్వగ్రామానికి చెందిన మిత్రద్రోహి కారణంగా ఢల్లీలో అరెస్టయ్యారు. ఈ కాకోరి రైలు సంఘటన విచారణ సమయంలో నాయకుడు రాంప్రసాద్ బిస్మిల్‌ను శిక్ష నుండి తప్పించేందుకు ఆయన శతవిధాల ప్రయత్నించారు. కాకోరి రైలు సంఘటనకు పూర్తి బాధ్యత తనదంటూ న్యాయవాది సలహాకు భిన్నంగా ప్రీవికౌన్సిల్‌కు రాతపూర్వకంగా తెలిపారు. అంగ్ల న్యాయస్థానం అషాఫ్‌కు ఆయన సహచరులు మరో ముగ్గరికి ఉరిశిక్షలు విధిస్తూ తీర్పు ప్రకటించింది. ఆ ఉరిశిక్ష అమలు కోసం ఎదురు చూస్తూ జ్కెలులో గడిపిన ఆయన 'నా మాత ృభూమి సర్వదా భోగభాగ్యాలతో విలసిల్లాలి... నాదేముంది నేను ఉండొచ్చు, ఉండక పోవచ్చు' అంటూ ఆకాంక్ష వ్యక్తంచేశారు. చివరకు 1927 డిసెంబర్ 19న ఉత్తరప్రదేశ్‌లోని ఫైజాబాద్ జ్కెలులో ఉరిశిక్షను ఆనందంగా ఆహ్వానించిన అషాఫ్ఖుల్లా ఖాన్ చిరస్మరణీయులయ్యారు. షేక్ అబ్దుల్ సమద్, ఉపాధ్యక్షులు, ముస్లిం రచయితల సంఘం

ఆ. ప్ర

# పోలీసు అమరవీరుల స్థూపానికి ఘనంగా నివాళులు అర్పించిన మంత్రి టీజీ భరత్







### జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ జాయింట్ కలెక్టర్ నూరల్ కమర్ ఐఏయస్

**పల్లె వెలుగు కర్నూలు క్రైమ్ అక్టోబర్** విధి నిర్వహణలో అశువులు బాసిన పోలీసు అమరవీరులను స్మరించుకోవడం మన భాద్యత వారు చేసిన త్యాగాలు సేవలు మరువలేనివని రాష్ట్ర పరిశ్రమలు వాణిజ్యం ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి కబర్థి గ జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ జాయింట్ కలెక్టర్ నూరల్ కమర్ ఐఏయస్ అన్నారు.పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సంధర్భంగా మంగళవారం స్థానిక జిల్లా పోలీసు కార్యాలయంలోని పెరేడ్ మైదానంలో అమరవీరుల స్థూపం వద్ద స్మ ృతి పెరేడ్ నిర్వహించారు.రాష్ట్ర పరిశ్రమలు వాణిజ్యం ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి జిల్లా ప్రధాన న్యాయమూర్తి జిల్లా ఎస్పీ జాయింట్ కలెక్టర్ స్మ ృతి పరేడ్ కు హజరైె పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు రాష్ట్ర పరిశ్రమలు వాణిజ్యం ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ మాట్లాడుతూదేశ వ్యాప్తంగా విధినిర్వహణలో అసువులు బాసిన పోలీసులను స్మరిస్తూ ప్రతి ఏడాది అక్టోబరు 21న పోలీసు అమరవీరుల సంస్మరణ దినంగా పాటించడం జరుగుతుందన్నారన్నారు. 01.09.2024 నుండి 31.08.2025 నాటికి భారత దేశ వ్యాప్తంగా 191 మంది పోలీసులు వీరమరణం పొందారన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణలో ఈ సంవత్సరం 5 మంది ప్రాణ త్యాగాలు చేశారన్నారు. విధి నిర్వహణలో ఎంతో మంది పోలీసులు కుటుంబాలకు దూరంగా ఉంటూ వారు చేసే ప్రాణా త్యాగాలు మన గుండెల్లో నిలిచిపోతాయన్నారు. పోలీసులు శాంతిభద్రతలు కాపాడుతూ నిజాయితీగా పని చేస్తూ నేరాలు జరగకుండా ప్రజలకు రక్షణ గా నిలుస్తున్నారన్నారు.

దేశంలో మన రాష్ట్ర ప్రభుత్వ%శీ% పోలీసింగ్ లో ఎన్నో మార్పులు తీసుకొచ్చిందన్నారు. పోలీసులు నూతన టెక్నాలజీతో ముందుకు వెళుతున్నారన్నారు. అమరవీరుల త్యాగాలను ఎప్పటికి మరచిపోలేమన్నారు

**జిల్లా ప్రధాన న్యాయమూర్తి కబర్థి మాట్లాడుతూ**దేశం లో ఆగస్టు 15 , జనవరి 26 లను ఆ రెండు రోజులను అందరూ ఏ విధంగా గుర్తుంచుకుంటారో అక్టోబర్ 21 వ తేదీని పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం గా గుర్తుంచుకోవాలన్నారు. విధి నిర్వహణలో ఒక వ్యక్తి ప్రాణాలు కోల్పోవడం అంతకంటే ఏ త్యాగం లేదన్నారు. ఏ సంఘటన జరిగినా గుర్తుకొచ్చేది మొదటగా పోలీసులే అని రోడ్డు ప్రమాదాలు ఫైర్ ఏదైనా ప్రాణ నష్టం జరిగినప్పుడు వెంటనే స్పందించేది పోలీసులేనన్నారు. మానవ జీవనంలో పోలీసు వ్యవస్థ ఒక భాగంగా మారిందన్నారు.పోలీసుల అమరవీరుల త్యాగాలను గుర్తుంచుకోవడం మన బాధ్యత అన్నారు.

**జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ మాట్లాడుతూ** 1959 సంవత్సరం అక్టోబరు 21 వ తేదీన భారత్ – చైనా సరిహద్దు లధఖ్లోని హాట్ స్ప్రింగ్ వద్ద పోలీసు పెట్రోలింగ్ పహారాలో ఉన్నటువంటి 10 మంది %జ౯ాఖీ% జవానుల పై శత్రువులు దాడి చేయగా, ధైర్యసాహసాలతో వారి పై ప్రతి దాడి చేస్తూ పోరాడి వీరమరణం పొందారన్నారు. స్వాతంత్ర్యం తరువాత దేశభద్రత కోసం పోలీసులు ప్రాణాలు అర్పించిన మొట్టమొదటి సంఘటన అన్నారు.దేశ భద్రతకు సరిహద్దుల్లో ఆర్మీ జవాన్లు ఎక్కువగా ప్రాణ త్యాగాలు చేస్తున్నారన్నారు. దేశ, రాష్ట్ర అంతర్గత శాంతి భద్రత , కమ్యూనలిజం, నక్సలిజంకు వ్యతిరేకంగా పోరాడుతూ రాత్రి పగలు విధి నిర్వహణలో ఏపీ సెంట్రల్ గ్రేహౌండ్స్ పోలీసులు ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. దేశ వ్యాప్తంగా అమరవీరుల దినోత్సం ను ఈ రోజు జరుపుకుంటూ అమరవీరులకు శ్రద్ధాంజలి నిర్వహిస్తున్నా మన్నారు. పోలీసు అమరవీరుల కుటుంబాలకు అండగా ఉంటున్నామన్నారు.అమరవీరుల కుటుంబ సభ్యులతో మాట్లాడి వారి సమస్యలను పరిష్కరించడం మరియు వారి కష్టాలకు అండగా నిలబడుతున్నామన్నారు. దేశ రక్షణ శాంతిభద్రతలు కాపాడడంలో పోలీసుల ప్రాణ త్యాగాల సేవలు ఎంతో అమోఘమైనవన్నారు. జాయింట్ కలెక్టర్ నూరల్ కమర్ ఐఏయస్ మాట్లాడుతూ...

అన్ని వ్యవస్థల కంటే పోలీసు వ్యవస్థలో పని చేయడం చాలా కష్టతరమన్నారు. లా అండ్ ఆర్డర్ సమస్యలు%ఎ%వివిఐపిలు ఉత్సవాలు పండుగలు వివిధ రకాల బందోబస్తులు నిర్వహిస్తుంటారన్నారు. ప్రజల ధన మాన ప్రాణాలను కాపాడడంలో ఎటువంటి సంకోచం లేకుండా పోలీసులు ముందుకు వెళతారన్నారు. అమరులైన పోలీసుల త్యాగాలను గుర్తు చేసుకోవడం, అమరులకు నివాళులు అర్పించడం మనందరి భాధ్యత అన్నారు. అనంతరం దేశ వ్యాప్తంగా విధి నిర్వహణలో వీరమరణం పొందిన 191 మంది పోలీసుల పేర్లను అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా చదివి వినిపించారు. వారందరికి శ్రద్ధాంజలి ఘటిస్తూ నివాళులర్పించి 2 నిమిషాల పాటు మౌనం పాటించారు.అమర వీరులు రాయుడు వెంకటేశ్వర్లు అబ్దుల్ కరీం కె. రాముడు కుటుంబాల వారిని శాలువ పూల మాలతో సన్మానించి జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కర్నూలు ఎంపీ బస్తి పాటి నాగరాజు %ఖఖణాా% చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, హెూంగార్డు కమాండెంట్ సదరన్ రీజియన్ ఎం. మహేష్ కుమార్ అడిషనల్ ఎస్పీలు హుస్సేన్ పీర క ృష?మోహన్ డిఎస్పీలు బాబు ప్రసాద్ ఉపేంద్రబాబు పోలీసు వేల్ఫేర్ డాక్టర్ స్రవంతి సిఐలు ఆర్ ఐలు పోలీసు అధికారుల సంఘం అధ్యక్షులు నాగరాజు ఎస్సైలు ఆర్ ఎస్సైలు పోలీసు సిబ్బంది పోలీసు అమరవీరుల కుటుంబాల వారు పాల్గొన్నారు.







# ఏపీలో వర్క్ ఫ్రమ్ హెూమ్ పై అప్డేట్...

### అప్లై చేసుకున్న వారికి త్వరలో

**నెల్లూరు జిల్లా. అక్టోబర్ 21( పల్లెవెలుగు బ్యూరో )** ఏపీలో ఇంటి నుంచే పని చేసేందుకు వీలుగా ఆసక్తి ఉన్న అభ్యర్థుల నుంచి ప్రభుత్వం వర్క్ ఫ్రమ్ హెూమ్ కోసం కౌశలం సర్వే నిర్వహించింది. ఇందులో 10వ తరగతి నుంచి ఆ పైన అర్హతలు ఉన్న వారి నుంచి ఆన్ లైన్, ఆఫ్ లైన్ లో దరఖాస్తులు స్వీకరించింది. దీంతో భారీ సంఖ్యలో దరఖాస్తులు వచ్చాయి. ఓసారి గడువు ముగిసినా దాన్ని పొడిగించి మరీ ఇలా వర్క్ ఫ్రమ్ కోసం ఆసక్తి ఉన్న నిరుద్యోగుల నుంచి దరఖాస్తులు తీసుకుంది. ఆ తర్వాత దీనిపై అప్డేట్ లేకపోవడంతో వారంతా ఎదురుచూస్తున్నారు. వీరికి ప్రభుత్వం నుంచి కీలక అప్డేట్ వచ్చింది. కౌశలం సర్వేలో భాగంగా వర్క్ ఫ్రమ్ హెూం కోసం గతంలో దరఖాస్తు చేసుకున్న వారికి త్వరలో పరీక్షలు నిర్వహించాలని ప్రభుత్వం నిర?యించినట్లు తెలుస్తోంది. కౌశలం సర్వేలో ఆన్ లైన్, ఆఫ్ లైన్ లో దరఖాస్తు చేసుకున్న నిరుద్యోగులకు త్వరలో గ్రామ, వార్డు సచివాలయ శాఖ ఆధ్వర్యంలో పరీక్షలు నిర్వహించాలని ప్రభుత్వం నిర?యించినట్లు తెలుస్తోంది. ఈ పరీక్షల నిర్వహణ కోసం ప్రభుత్వం సచివాలయాలకు హెడ్‌ఫోన్‌లు (మైక్‌తో), వెబ్ కెమెరాలను పంపిణీ చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ పరికరాల పంపిణీ పూర్తయిన తర్వాత ఇతర ఏర్పాట్లు చేసుకుని పరీక్షల తేదీల్ని ఖరారు చేసే అవకాశం ఉన్నట్లు సమాచారం. వర్క్ ఫ్రమ్ హెూం కోసం దరఖాస్తు చేసుకున్న వారు ప్రభుత్వం ఆయా సంస్థల సహకారంతో కల్పించే ఉద్యోగాలను వీరు చేయగలరో లేదో నిర్ధారించేందుకు ఈ పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలుస్తోంది. అయితే అధికారికంగా మాత్రం ఇంకా ఎలాంటి వివరాలు ప్రకటించలేదు. మరోవైపు రాష్ట్రంలో ఈ ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా తీవ్ర ప్రయత్నాలు చేస్తున్న కూటమి సర్కార్.. ఇందులో భాగంగా వర్క్ ఫ్రమ్ హెూం ను కూడా ప్రోత్సహించేందుకు ప్రయత్నిస్తోంది. అందుకే కౌశలం సర్వే పేరుతో వర్క్ ఫ్రమ్ చేసేందుకు ఆసక్తి ఉన్న వారి దగ్గరి నుంచి దరఖాస్తులు ఆహ్వానించింది. ఈ దరఖాస్తుల్ని రెండు నెలల క్రితమే స్వీకరించడం పూర్తి కావడంతో తదుపరి ప్రక్రియపై ఫోకస్ పెడుతోంది.

# దీపావళి అమావాస్య సందర్భంగా

## శ్రీ గోడల ఆంజనేయ స్వామి గుడిలో అన్నదానం:

### దామోదర్ ఆయిల్ అధినేత మహేశ్వర రెడ్డికి భక్తుల ప్రశంసలు





**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** శ్రీ గోడల ఆంజనేయ స్వామి ఆలయం కల్లూరు గ్రామపంచాయతీ పరిధిలోని ఇందిరమ్మ గ ృహాలు సమీపంలోని దీపావళి అమావాస్య పర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీ గోడల ఆంజనేయ స్వామి గుడి ప్రాంగణంలో ఆలయ కమిటీ సభ్యులు మరియు ఆలయ నిర్మాణ దాత దామోదర్ ఆయిల్ అధినేత మహేశ్వర రెడ్డి మరియు కుటుంబ సభ్యులు ఆధ్వర్యంలో ఘనంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని 3000 నుంచి 4,000 మందికి పైగా భక్తులు పాల్గొని విజయవంతం చేశారు.

**నిరంతర సేవలు:** గుడి అభివ ృద్ధి మరియు భక్తుల సౌకర్యార్థం దామోదర్ ఆయిల్ మిల్ అధినేత మహేశ్వర రెడ్డి ఎన్నో సేవా కార్యక్రమాలు నిరంతరం నిర్వహిస్తుంటారు. దేవాలయానికి సంబంధించిన వివిధ కార్యక్రమాలలో ఆయన చురుకుగా పాల్గొంటూ, తన వంతు సహాయాన్ని అందిస్తున్నారు. పండుగలు, పర్వదినాలతో పాటు సాధారణ రోజుల్లో కూడా ఆయన చేస్తున్న సేవలకు భక్తులు, ఆలయ కమిటీ సభ్యులు క ృతజ్ఞతలు తెలియజేశారు.

**భక్తుల హర్షం:** దీపావళి అమావాస్య పవిత్ర దినాన అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం పట్ల భక్తులు హర్షం వ్యక్తం చేశారు. మహేశ్వర రెడ్డి దాత ృత్వం, సేవా భావం అందరికీ ఆదర్శనీయమని వారు కొనియాడారు. ఈ సందరరేగా ఆయనకు స్వామివారి ఆశీస్సులు, దీవెనలు ఎల్లప్పుడూ ఉండాలని భక్తులు కోరుకున్నారు. మహేశ్వర రెడ్డి మరిన్ని సేవా కార్యక్రమాలను చేపట్టడానికి ముందుకు రావాలని స్థానిక ప్రజలు కోరారు. ఈ కార్యక్రమంలో బెక్కం ప్రభాకర్ రెడ్డి కమిటీ చైర్మన్, రంగప్ప, సర్వేశ్వర్ రెడ్డి, రమణారెడ్డి, మహేష్ రెడ్డి, తదితరులు భక్తులు పాల్గొన్నారు

### సంతెకుళ్లూరు ఎస్ ఎస్ ట్యాంక్ దాహం తీర్చేది ఎన్నడు

## సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ నిర్మాణ ధాన్యతపై సమాచారం కోరిన నూర్ అహ్మద్.



**ఆదోని పల్లె వెలుగు అక్టోబర్ 21** ఆదోని మండలం సంతకుడ్లూరు గ్రామం వద్ద నిర్మించిన సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ నిర్మాణంలో నాణ్యత గురించి ఆదోని జిల్లా కన్వీనర్ యంహెచ్ పి యస్ రాష్ట్ర కార్యదర్శి నూర్ అహ్మద్ సమాచార హక్కు చట్టం ద్వారా సమాచారం కోరడం జరిగింది. ఈ నిర్మామంపై మొదటి నుంచి అనుమానం ఉంది కాబట్టి ఈ నిర్మాణం కూలిపోతే దీని పై ఆధారపడిన గ్రామాలకు నీటి కష్టాలు తప్పవు కాబట్టి ఖచ్చితంగా నాణ్యమైన నిర్మాణం జరిగేందుకు ప్రభుత్వము ద ృష్టి పెట్టాల్సిన అవసరం ఉంది.మరియు ఈ నిర్మాణం సామర్థ్యం ఏమిటి ఏ గ్రామాలకు నీరు సరఫరా చేస్తున్నారు ప్రస్తుతం దీని పరిస్థితి ఏమిటి మొదలైన విషయాలపై ప్రశ్నించడం జరిగింది.

# పోలీస్ అమర వీరుల త్యాగం దేశానికి శాశ్వత ప్రేరణ....

### పోలీస్ అమరవీరుల దినోత్సవం సందర్భంగా రక్తదాన శిబిరం.. డి.ఎస్.పి మర్రివాడ భార్గవి,,,,



**ఎమ్మిగనూరు పల్లె వెలుగు అక్టోబర్ 21** ఎమ్మిగనూరు పట్టణ పోలీస్ స్టేషన్ లో అక్టోబర్ 21న పోలీస్ అమర వీరుల సంస్మరణ దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిఎస్పి మర్రి వాడ భార్గవి పాల్గొని తస్లీమియా భాధిత చిన్నరుల కోసం రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ రక్త దాన శిబిరంలో పట్టణ మరియు గ్రామీణ పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీస్ సిబ్బంది దాదాపు 50 మంది, మరియు ఎలక్ట్రానిక్ మీడియా పాత్రికేయులు వి యం.రవి కుమార్, మరి కొంతమంది పట్టణ ప్రజలు రక్త దాతలుగా నిలిచారు ఈ సందరరేగా డిఎస్పి మర్రి వాడ భార్గవి మాట్లాడుతూ దేశ సరిహద్దుల్లో, అంతర్గత భద్రత నిర్వహణలో ప్రాణత్యాగం చేసిన పోలీసు సిబ్బందిని స్మరించుకునే ఈ రోజు ను దేశవ్యాప్తంగా 1959 అక్టోబర్ 21న లడఖ్ ప్రాంతంలోని వద్ద భారతీయ సీఆర్పీఎఫ్ దళాలు చైనా సేన దాడిని ఎదుర్కొంటూ వీరోచితంగా పోరాడాయి. ఆ సమయంలో పదిమంది పోలీసులు ప్రాణాలు అర్పించడం వల్ల ఆ రోజు పోలీసు శాఖకు గౌరవప్రదమైన పోలీస్ అమరవీరుల స్మారక దినంగా నిలిచింది అని సమాజ సేవలో పోలీసుల పాత్ర ఎంత ఉందో ప్రజలు అందులో భాగస్వామ్యమే స్వఛరేదంగా ఉండాలి అని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఎమ్మిగనూరు పట్టణ ఎస్సై, మధుసూదన్ రెడ్డి, ఎస్సై 2 వి.శ్రీనివాసులు గ్రామీణ పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ కె. శ్రీనివాసులు ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ ఎర్రన్న, మరియు ఏఎస్ఐలు, హెడ్ కానిస్టేబుళ్లు, కానిస్టేబుల్ , మహిళా పోలీస్ సిబ్బంది, పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.



## సీనియర్ సిటిజన్లకు బీఎస్ఎన్ఎల్ అదిరిపోయే ఆఫర్..

ప్రభుత్వ రంగ టెలికాం సంస్థ బీఎస్ఎన్ఎల్ సీనియర్ సిటిజన్ల కోసం ప్రత్యేక ఆఫర్‌ను ప్రకటించింది. 60 సంవత్సరాలు పైబడిన వినియోగదారుల కోసం 'బీఎస్ఎన్ఎల్ సమ్మాన్ ప్లాన్' పేరుతో ఒక ప్రత్యేకమైన ప్లాన్‌ను అందుబాటులోకి తెచ్చింది. ఈ పథకం ద్వారా రూ.1,812 చెల్లించి 365 రోజుల పాటు అపరిమిత సేవలను పొందవచ్చు. ఈ అదుతేమైన ఆఫర్ అక్టోబర్ 18 నుంచి నవంబర్ 18 వరకు అందుబాటులో ఉంటుందని బీఎస్ఎన్ఎల్ ఒక ప్రకటనలో తెలిపింది. ఈ ప్లాన్ ద్వారా వినియోగదారులు రూ.1,812కు 365 రోజుల పాటు అపరిమిత వాయిస్ కాల్స్, ప్రతిరోజు 2 జీబీ డేటా, 100 ఎస్ఎంఎస్‌లను ఉచితంగా పొందవచ్చు.

# కార్తీక మాసంలో నవనందుల దర్శనం ఎంతో పుణ్యఫలం..

## కార్తిక దీప దర్శనం సర్వపాపహరణం..

**మహానంది, పల్లె వెలుగు** శివ కేశవులకు ప్రీతికరమైన కార్తీకమాసంలో నంది వలయంగా వెలిసిన నవనందులను సూర్యోదయం నుంచి సూర్యాస్తమయం లోపల దర్శించుకుని సాయంకాలం కార్తీక దీపాలను దర్శనం చేసుకోవడం వల్ల సకల పాపాలు తొలగిపోతాయని ప్రతీతి.నంది వలయంగా వెలసిన నవనందులను పాదయాత్రగా దర్శించుకోవడం వల్ల సకల పాపాలు తొలగిపోతాయని పండితులు పేర్కొంటున్నారు. నవనందుల క్షేత్రాలకు నిలయమైన నంద్యాల జిల్లా కార్తిక మాసంలో ఆధ్యాత్మిక శోభతో అలరారుతోంది. మహానంది క్షేత్రంతో పాటు ఈ క్షేత్రం చుట్టూ 20 కిలో మీటర్ల పరిధిలో ఈ నవనంది క్షేత్రాలు వెలిశాయి. కార్తీక మాసంలో ప్రతి సోమవారం కార్తీక పౌర?మి రోజున సూర్యోదయం నుంచి సూర్యాస్తమయం లోపు పాదయాత్ర ద్వారా ఆలయాలను సందర్శిస్తే భూ ప్రదర్శన చేసినంత పుణ్యఫలం లభిస్తుందని భక్తులు విశ్వసిస్తారు. నంద్యాల పట్టణం గుడిపాడు గడ్డలోని భ్రమరాంబ, మల్లికార్జున స్వామివార్లను ఆలయంలో ఉన్న సాక్షి గణపతిని, మల్లికార్జున స్వామి అమ్మవార్లను దర్శించుకుని యాత్ర ప్రారంభిస్తారు. ప్రథమనంది, నాగనంది, సోమనంది, శివనంది, (రుద్రనంది) క ృష? నంది (విష? నంది) మహానంది, వినాయక నంది, గరుడనంది, సూర్యనంది క్షేత్రాలు దర్శించుకుని తిరిగి గుడిపాడు గడ్డలోని మల్లికార్జున స్వామిని దర్శించుకుంటే యాత్ర సులభమవుతుందని ఇక్కడికి వస్తారు.

**–ప్రథమనంది...** నవ నందులలో మొదటిదైన ప్రథమనందీశ్వరాలయం నంద్యాల పట్టణంలోని శ్యామ కాలువ గట్టున ఉంది. ఈ ఆలయం విజయనగర రాజుల కాలంలో విశేషమైన పూజలందు కొందని చరిత్రకారులు చెబుతారు. గరాలేయంలో ప్రథమ నందీశ్వరుడుగా కొలువుదీరిన కేదారేశ్వర లింగం భక్తులకు దర్శనమిస్తుంది. ఈ లింగాన్ని దర్శించుకుంటే కేదార్నాథ్ లోని కేదారేశ్వరలింగ దర్శన ఫలం లభిస్తుందని భక్తులు నమ్ముతారు.

**–నాగనంది..** ఈ క్షేత్రం నంద్యాల పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో ఉన్న ఆంజనేయ స్వామి ఆలయ ప్రాంగణంలో ఉంది. పూర్వం గరుత్మంతుని దాటికి తాళలేక నాగేంద్రుడు ముల్లోకాలు తిరిగివచ్చి ఇక్కడ నంది కోసం తపం ఆచరించడంతో ఈ ప్రాంతానికి నాగనంది అని పేర్కొన్నట్లు స్థల పురాణం చెబుతుంది. నాగుల తపస్సును మెచ్చిన నంది వాహనుడు వారికి అభయమిచ్చి కాపాడినట్లు ప్రతీతి.




**–సోమనంది..** నంద్యాల పట్టణంలోని ఆత్మకూరు బస్టాండు సమీపంలో ఉన్న మరో ఆలయం సోమనందీశ్వరాలయం. ఇక్కడ చంద్రుడు మహేశ్వర లింగాన్ని ప్రతిస ృష్టించడం వల్ల ఈ లింగానికి సోమ నందీశ్వర లింగమని పేరు వచ్చింది.

**–శివనంది (రుద్రనంది)..** ఈ క్షేత్రం బండి ఆత్మకూరు మండలం కడుమకాల్వ గ్రామ సమీపంలో ఉంది. దీన్ని శివనంది లేదా రుద్ర నందీశ్వర ఆలయంగా పిలుస్తారు. ఇక్కడ వెలసిన స్వామి వారు అన్ని నవనందులో కెల్లా ఎత్తైన లింగరూపుడిగా వెలశారు. ఈ క్షేత్రం నంద్యాల పట్టణానికి 15 కిలోమీటర్ల దూరంలో ఉంది.

**–క ృష్ణనంది (విష్ణునంది) ..** ఈ క్షేత్రం నల్లమల అడవిలో వెలిసింది. ఇక్కడ మండపాలు అమ్మవారి విగ్రహంతో పాటు నాగదేవతలు, స్వామివారి ఎదుట ఉన్న నంది, నవగ్రహ మూర్తులు పాలరాతితో చూడ చక్కని ఆక ృతుల్లో ఆకట్టుకుంటాయి. ప్రక ృతి రమణీయతతో అలరారే ఈ క్షేత్రం ఇటు కడమ కాల్వ నుంచి అటు మహానంది మండలం తిమ్మాపురం గ్రామం నుంచి 4 కిలోమీటర్ల దూరంలో ఉంది.

**–మహానంది..** ఈ క్షేత్రంలో పరమశివుడు గోవుపాదరూపంలో వెలశారు. అందుకే మహానందీశ్వరున్ని గోపాద లింగేశ్వరుడిగా, స్వయంభు లింగముగా పిలుస్తారు. ఈ స్వామి వారి ఆలయం కిందిభాగం నుంచిఅదుతేమైన జల సంపద ఏడాది మొత్తం ప్రవహిస్తుంటుంది. అందుకే విదేశీయులు సైతం తరుచు వచ్చి ఈ నీటిలో పుణ్యస్నానాలుఆచరిస్తారు. ఈ జలం సుమారు రెండు వేల ఎకరాలకు సాగునీరుగా ఉపయోగపడుతోంది.

**–వినాయకనంది..** ఈ ఆలయం మహానంది ఆలయాల్లో అంతరాగేంగా నిర్మితమైంది.మహానందీశ్వర స్వామివారి ఆలయానికి దక్షిణం వైపు వినాయకనందీశ్వరుడు వెలశారు.ఇక్కడ వినాయకుడు తపస్సు చేసి శివలింగాన్ని ప్రతిషి'ంచడంతోనే వినాయకనందీశ్వరాలయంగా పేరొచ్చినట్లు స్థలపురాణం వివరిస్తుంది.

**–గరుడ నంది..** ఈ ఆలయం కూడా మహానంది క్షేత్రంలోనే ప్రధానఆలయానికి పడమటి దిశలోఉంది. ఈస్థలంలో గరుత్మంతుడు పరమశివున్ని ధ్యానించిఆయన రూపాన్ని ప్రతిషి'ంచారని చెబుతారు. ఈ ఆలయానికి ఇటీవల విమాన గోపురం నిర్మించారు.

**–సూర్య నంది..** చరిత్రకంగా ఎంతో ప్రసిద్ధి చెందిన ఈ ఆలయం మహానంది క్షేత్రం నంద్యాల ప్రధాన రహదారిలో తమ్మడపల్లెకు దక్షిణం వైపు రెండు కిలోమీటర్ల దూరంలో ఉంది. ఈ ఆలయంలో పరమశివుని నుదుట ఉదయాన్నే సూర్య కిరణాలు పడుతూ స్వామివారిని అర్థించినట్లు ఉండేదని భక్తులు చెబుతారు. దోపిడి దొంగల వల్ల విగ్రహం ప్రత్యేకతను కోల్పోయింది. ప్రస్తుతం నూతన విగ్రహాన్ని ఏర్పాటు చేశారు.

# మలుగుండం గ్రామంలో పడకేసిన పారిశుధ్యం





**చోద్యం చూస్తున్న సంబంధిత అధికారులు.**
**గ్రామంలో ప్రబలుతున్న విష జ్వరాలు.**
**గ్రామంలో పర్యటించి సచివాల అధికారికి వినతి పత్రం ఇచ్చిన సిపిఎం పార్టీ నాయకులు.**

**ఆదోని పల్లె వెలుగు అక్టోబర్ 21** ఆస్పరి మండలం ములుగుందం గ్రామంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో స్థానిక సమస్యలను పరిశీలించి స్థానిక సచివాలయం పంచాయితీ కార్యదర్శికి వినత పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతున్న. సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బి బాలక ృష? వారు మాట్లాడుతూ గ్రామంలో స్థానిక సమస్యలు పరిష్కరించాలి ఇక్కడ చూసిన రోడ్లమీద మురికి నీళ్లు పారుతున్నాయి డ్రైనేజ్ కాలువలు శుభ్రం లేదు బ్లీచింగ్ పౌడర్ ఎక్కడ చల్లలేదు వీధిలైట్లు లేవు కాబట్టి ఇప్పటికైనా ఎండిఓ స్పందించి తక్షణమే గ్రామంలో సమస్యలు పరిష్కరించాలి గ్రామంలో ఇప్పటికే అంటువ్యాధులు వస్తున్నాయి కాబట్టి ఇప్పటికైనా సంబంధించిన అధికారులు గ్రామంలోపరిశుభ్రత చేయాలి అదేవిధంగా తాగునీటి సమస్య పరిష్కరించాలి సిసి రోడ్లు వేయాలి డ్రైనేజీ కాలువలు ఏర్పాటు చేయాలి ములుగుందం గ్రామం నుంచి పెండేకల్ వరకు తార్ రోడ్డు వేయాలి కొత్త రేషన్ కార్డు ఇవ్వాలి కొత్త పింఛన్లు ఇవ్వాలిఅర్హులైన పేదలకు ఇంటి స్థలాలు ఇచ్చే ఇల్లు కట్టివ్వాలి ఈ సమస్యలన్నీ తక్షణమే పరిష్కరించాలి లేని పక్షంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సచివాలయం ముట్టడిస్తామని వారు హెచ్చరించారు ప్రభుత్వాన్ని ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిపిఎం పార్టీ సభ్యులు డివైఎఫ్ఐ నాయకులు కార్యకర్తలు రాజేష్ గురు స్వామి నరసింహులు బెల్లం దస్తగిరి నరసింహులు రంగస్వామి తదితరులు పాల్గొన్నారు.





# రాష్ట్ర అభివ ృద్ధి కనిపించడం లేదా,,

## మండల టిడిపి నాయకులు,,,,,

**నందవరం పల్లె వెలుగు అక్టోబర్ 21** రాష్ట్రంలో దాదాపు తెలుగుదేశం కూటమి ప్రభుత్వం ఏర్పడి 18 నెలల కాలంలో అభివ ృద్ధికి తిరుగులేదనీ నిరూపించిన నాయకుడు సియం చంద్రబాబు అని మండలఅధ్యక్షులుకాసింవలి అన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సూపర్ సిక్స్ పథకాలతో కూటమి దూసుకుపోతుందన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వము ఏర్పడినప్పటి నుండి ఎన్టీఆర్ భరోసాను రూ. 4వేలు పెంచి ఇచ్చిందన్నారు. అదే విధంగా ఎంతమంది పిల్లలు ఉంటే అంతమంది పిల్లలకు తల్లికి వందనం పథకం కింద అందరి విద్యార్థులకు తల్లికి వందనం పథకం ను వర్తింపజేయడం జరిగిందన్నారు. అదేవిధంగా అన్నదాత సుఖీభవ మొదటి విడుత కింద ఎంత మంది రైతులు ఉంటే అంత మంది రైతులకు అన్నదాత సుఖీభవ డబ్బులు వేయడం జరిగిందన్నారు. అలాగే ఇంటిలో ఉన్న మహిళలకు సంవత్సరానికి 3 ఉచిత గ్యాస్ సిలిండర్లను పంపిణీ చేయడం జరిగిందనీ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జారీ చేసిన ఏ కార్డు ఉన్న రాష్ట్రంలో ఎక్కడికైనా ఆర్టీసీ బస్సులో ప్రయాణించే స్త్రీ శక్తి పథకాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. పక్క రాష్ట్రంలో జిల్లాకే పరిమితయితే సీఎం చంద్రబాబు నాయుడు ఏకంగా రాష్ట్ర మొత్తం తిరిగిందుకు మహిళలకు స్త్రీ శక్తి పథకం అందించడం జరిగిందన్నారు. అదేవిధంగా మత్స్యకారులకు ఆర్థిక సాయం చేయడం జరిగిందనీ, ఆలయాల్లో ధూప నైవేద్యాలు కోసం అర్చకులకు కనీస వేతనము రూ. 15, 000 పెంచడం, గీత కార్మికులకు మద్యం దుకాణాల్లో 10 శాతం కేటాయించడం జరిగిందన్నారు. అదేవిధంగా మన మసీదుల్లో ఇమాములకు 10000, మోసంలకు 5000 ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా రాష్ట్రంలోని చేనేతలకు 200 యూనిట్ల వరకు ఉచితంగా విద్యుత్ అందించిన ఘనత సీఎం చంద్రబాబుకి దక్కిందని, ఎమ్మిగనూరు, కోడుమూరు లో చేనేతను ద ృష్టిలో ఉంచుకుని ఎమ్మెల్యే బివి జయ నాగేశ్వర రెడ్డి క ృషితో టెక్స్టైల్ పార్క్ ఏర్పాటు చేస్తున్నారన్నారు. అలాగే అన్న క్యాంటీన్ల అన్న క్యాంటీన్ ద్వారా 5 రూపాయలకే భోజనం అందించడం జరుగుతుందని, నిరుపేదలను ద ృష్టిలో ఉంచుకుని గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు స్థలాలను ప్రజలకు అందించాలని ఎమ్మెల్యే బీవీ క ృషి చేస్తున్నారని, యూరియా కొరత రాకుండా ఎప్పటికప్పుడు సమాచారం తీసుకుని యూరియా కొరత లేకుండా ఎమ్మెల్యే క ృషి చేశారన్నారు. అలాగే ప్రస్తుత కాలం డ్రోన్ల ఉపయోగం ఉండడంతో రూ. 8లక్షల సబ్సిడీతో ఎమ్మెల్యే బివి రెండు డ్రోన్లు అందించడం జరిగిందన్నారు. ప్రజల కోరిక మేరకు నూతనంగా నందవరం మండలంలో నాలుగు పంచాయతీలు ఏర్పాటు చేయాలని గ్రామ ప్రజలు నాయకులు కోరడంతో ప్రతిపాదనలకు ఎమ్మెల్యే సిద్ధం చేశారన్నారు. రాష్ట్రం ఎంతో ఆర్థిక ఇబ్బందులు ఉన్నా ఉద్యోగస్తులు కోరిక మేరకు ఒక డిఏను దీపావళి కానుకగా సీఎం చంద్రబాబు నాయుడు ప్రకటించడం ఎంతో హర్షించదగ్గ విషయం అన్నారు. వైసిపి ఐదేళ్ల ఆర్థిక విధ్వంసం నుండి ఇప్పుడిప్పుడే రాష్ట్రాన్ని అభివ ృద్ధి చేస్తున్న సీఎం చంద్రబాబు నాయుడుని చూసి ఓర్వలేకే సోషల్ మీడియాలో ఇష్టానుసారంగా పని పాట లేకుండా చాలా పోస్టులు పెడుతున్నారని, అలాంటి వాళ్లను నమ్మే స్థితిలో ఆంధ్రప్రదేశ్ ప్రజలు లేరని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు రామక ృష? రెడ్డి, ఉదయ్ గౌడ్, సత్యారెడ్డి, సామెల్, షరీఫ్, గోపాల్, సురేష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# ట్రంప్ టారిఫ్‌ల వేళ భారత్‌కు బిగ్ రిలీఫ్




**నెల్లూరు. అక్టోబర్ 21 పల్లె వెలుగు జిల్లా బ్యూరో** ఒక దారి మూసుకుపోతే.. మరో దారి తెరుచుకుంటుంది. ట్రంప్ టారిఫ్‌ల వేళ భారత్‌కు బిగ్ రిలీఫ్. రొయ్యల దిగుమతికి ఆస్ట్రేలియా ఆమోదం తెలిపింది. ఏఎ రొయ్యల రైతులకు ఈ నిర?యం మేలు చేయనుంది. తెల్ల చుక్కల వైరస్ గుర్తింపు కారణంగా రొయ్యలపై ఆస్ట్రేలియా గతంలో ఆంక్షలు విధించింది. భారతీయ సముద్ర ఆహార ఎగుమతిదారులకు చాలా కాలంగా ఇది పెద్ద అడ్డంకిగా ఉంది. ఆస్ట్రేలియా, భారత ప్రభుత్వాలు చేసిన క ృషి ఫలితంగా భారతీయ రొయ్యలకు నేడు తొలి దిగుమతి ఆమోదం లభించిందని మంత్రి నారా లోకేష్ ట్వీట్ చేశారు. ఒకే మార్కెట్‌పై ఎక్కువగా ఆధారపడకుండా మనల్ని మనం ప్రమాదం నుంచి తప్పించుకోవడానికి కొత్త మార్కెట్‌లను తెరవడం కొనసాగించాలని ఆయన పేర్కొన్నారు.

# తెర్నేకల్ గ్రామ మహాదాతకు ఘన నివాళులు






**ఆదోని పల్లె వెలుగు అక్టోబర్ 21** దేవనకొండ మండల పరిధిలోని తెర్నేకల్ గ్రామం మాజీ ఎమ్మెల్యేల దివంగత పాటీల్ శేషి రెడ్డి, దివంగత పాటీల్ నీరజ రెడ్డి గార్ల పెద్ద అన్న విశ్రాంతి ప్రొఫీసర్ డాక్టర్ పాటీల్ సూర్య నారాయణ రెడ్డి వయస్సు 83 సంవత్సరాలు. మంగళవారం ఉదయం 11 గంటలకు తుది శ్వాసవదిలారు,పాటీల్ సోమిరెడ్డి, పాటీల్ శేషమ్మ గార్ల పెద్ద కుమారుడు పాటిల్ సూర్యనారాయణ రెడ్డి, ఈయన పెద్ద చదువులు చదివి వైద్య విద్యను అభ్యసించి ముంబాయి లోని చైనా ఆసుపత్రి లో 30 సంవత్సరాలు ప్రొఫీసర్ గా పనిచేసి పదివి విరమణ పొందాడు. పదవి విరమణ పొందిన సొంత గ్రామమైన తెర్నేకల్లు గ్రామానికి ఎనలేని సేవలు అందించిన మహా దాత ఆయన, దేవాలయాలు,గోపుర నిర్మాణాలు, కట్టిస్తూ ప్రజల మనుసులో శాశ్వతంగా నిలిచిన మహనీయుడని, తెర్నేకల్ గ్రామ సర్పంచ్ మొగతాల్ అరుణ్ కుమార్ ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు, అనంతరం ఆయన పార్థివదేహానికి పూల మాలలతో ఘన నివాళులు అర్పిస్తూ గ్రామస్తులు తిరుమల రెడ్డి, సాఫ్ట్ వెర్ పూణే, ఎంపిటిసి నామాల శ్రీను, మాజీ ఎంపిటిసి కురువ ఈరన్న, వాల్మీకి రాఘవేంద్ర, పాలక్షి రెడ్డి, కోటి రెడ్డి, యేసేపు, నాగరాజు, మేఘన్న, ధనుంజయ్ మరియు గ్రామ ప్రజలు ఘన నివాళులు అర్పించారు.

# నావురుపల్లిలో పశువైద్య శిబిరం



**నెల్లూరు జిల్లా పొదలకూరు. అక్టోబర్ 21 పల్లె వెలుగు జిల్లా బ్యూరో** నెల్లూరు జిల్లా లోని పొదలకూరు మండలంలోని నావురుపల్లి గ్రామంలో మంగళవారం పశుగణాభివ ృద్ధి సంస్థ ఆధ్వర్యంలో రాష్ట్రీయ గోకుల్ మిషన్ సహకారంతో పశు వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ వైద్యశిబిరంలో పొదలకూరు వెటర్నరీ ఏడి అరుణ, ఆలుర్తి వెటర్నరీ డాక్టర్ రాధిక యదకు రాని పశువులకు, దూడలకు, ఇతర బాగలేని పశువులను పరీక్షించి వైద్యం చేశారు. అలాగే పశువులకు బలానికి మినరల్ మిక్చర్ ప్యాకెట్లను సరఫరా చేశారు .ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు, పిఎసిఎస్ చైర్మన్ మస్తాన్ బాబు, ఈవో డిఎల్డిఏ డి .శ్రీనివాసులు పశువైద్య సిబ్బంది, రైతులు హాజరయ్యారు

# శ్రీశ్రీశ్రీ అభయాంజనేయ స్వామి ఆలయంలో ఘనంగా అమావాస్య వేడుకలు...

## దాసరి మోహన్,ఆలయ అధ్యక్షులు...



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** కర్నూలు నగరం,32వ వార్డ్,ముజఫర్ నగర్,శ్రీ శ్రీ శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయంలో దీపావళి,అమావాస్యను పురస్కరించుకొని ఆలయ కమిటీ అధ్యక్షులు దాసరి మోహన్,కమిటీ బ ృందం వడ్డె ఆంజనేయులు,వి.విజయ్ కుమార్,వి.చంద్ర,వి.నరసింహులు,వి.క ృష?,టి.నాగిరెడ్డిల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వ హించారు.ఈ సందర్భంగా ఎన్నోళ్ల గోత్రం టి.రామనాగిరెడ్డి,కుటుంబ సభ్యులు టి.లలితమ్మ,టి.త్రినాద్ రెడ్డి,టి. కవిత,సోదరుడు టి.రాంభూపాల్ రెడ్డి,టి. సుజాతమ్మ,టి.వసుంధర,టి.రేవంత్ రెడ్డి దాతలు రూ.10,116 విరాళం అందించి, అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఆలయ పూజారి విరుపాక్షయ్య స్వామి ప్రత్యేక పూజలు చేసిన అనంతరం అన్నదానం తమ చేతుల మీదుగా వడ్డన చేశారు.అనంతరం టి. రామ నాగిరెడ్డి, సతీమణి టి.లలితమ్మ దంపతులకు ఆలయ కమిటీ బ ృందం ఆధ్వర్యంలో శాలువా,పూలమాలతో ఘనంగా సన్మానం చేశారు.ఈ మేరకు ఆలయ కమిటీ అధ్యక్షులు దాసరి మోహన్ మాట్లాడుతూ ఆలయంలో ప్రతి నెల అమావాస్య,శ్రీరామనవమి,వార్షికో త్సవం,హనుమాన్ జయంతి వంటి కార్య క్రమాలు దాతల సహకారంతో జరుపుతు న్నట్లు చెప్పారు.ఆలయంలో జరుగుతు న్న ప్రతి కార్యక్రమానికి సహకరిస్తున్న దాతలు,ప్రజలు,భజన బ ృందానికి క ృతజ్ఞతలు తెలియచేశారు.ఆలయ అభివ ృద్ధికి దాతలు సహకరించాలని వారు విజ్ఞప్తి చేశారు.అదేవిదంగా సాయంత్రం భజన భక్త బ ృందం ఆధ్వర్యంలో భజన కార్యక్రమం ఏర్పాటుచేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు రామన్న,సభ్యులు బాలరాజు, శేఖర్,రాము,బాలప్ప,స్థానిక భక్తులు, ప్రజలు,భజన భక్త బ ృందం పాల్గొన్నారు.



# శివ కేశవులకు అత్యంత ప్రీతి కరం కార్తీక మాసం..





### మహానందిలో నేటి నుండి కార్తీక శోభ..
### ముస్తాబు అవుతున్న శివాలయాలు..

**మహానంది, పల్లె వెలుగు** ప్రముఖ శైవ క్షేత్రమైన మహానంది పుణ్యక్షేత్రంలో బుధవారం నుండి కార్తీక మాసం ఉత్సవాలు ప్రారంభం అయ్యాయి.కార్తీక మాసం గురించి వేద పండితులు రవిశంకర అవధాని మాట్లాడుతూ.. శివాయ విషు? రూపాయ అంటారని, శివ కేశవులకు ఎలాంటి భేదం లేదని పేర్కొన్నారు.ఈ కార్తీక మాసానికి శివకేశవుల మాసం అంటారని, ఈ నెలలో వచ్చే చతుర్దశి తిదిని వైకుంఠ చతుర్దశిగా పిలుస్తుంటారన్నారు. ఆ రోజున శ్రీమన్నారాయణుడు వైకుంఠని వేడి భూలోకంలో ఉన్న వారణాసికి చేరుకొని కాశీ విశ్వేశ్వరుని అర్చిస్తాడని పురాణాలు చెబుతున్నాయని తెలిపారు. విషు?మూర్తి రామావతారం దాల్చినప్పుడు పరమేశ్వరుడే ఆంజనేయులుగా అవతరించి రావణ సంహారంలో రాముడికి సహకరించాడని, హరిహరులు ఇద్దరు కలిసి జలంధరున్ని అంత మొందించారన్నారు. కాబట్టి శివ భక్తి గొప్పదా, విషు? భక్తి గొప్పదా అనే చర్చకు తావివ్వకుండా ఇరువురిని కలిపి ఈ మాసంలో పూజిస్తారని తెలిపారు. ఆ అద్వైత తత్వాన్ని లోకానికి వివరించాలని ప్రచారంలో భాగంగా హరిహరసుతుడైన అయ్యప్పను ఈ మాసంలో పూజిస్తారన్నారు.





## కోటకొండ సచివాలయాన్ని తనిఖీ చేసిన ఎంపీడీవో భాగ్యలక్ష్మి.



**రుద్రవరం. పల్లె వెలుగు :** మండలంలోని కోటకొండ సచివాలయాన్ని మంగళవారం ఎంపీడీవో భాగ్యలక్ష్మి తనిఖీ చేశారు. ఈ తనిఖీ లో భాగంగా ఎంపీడీవో భాగ్యలక్ష్మి సచివాలయ సిబ్బంది బయోమెట్రిక్ తనిఖీ చేయడం జరిగినది. అలాగే అన్ని సర్వేలను తనిఖీ చేసి సచివాలయ సిబ్బందికి తగిన సూచనలు ఇవ్వడం జరిగినది .అటు తరువాత సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగినది. కొందరు సిబ్బంది విధులకు ఆలస్యంగా హాజరవడంతో అలాగే విధులకు హాజరు గాని సిబ్బందికి మెమోలు జారీ చేస్తామని ఎంపీడీవో తెలిపారు. సిబ్బంది సమయపాలన తప్పనిసరిగా పాటించాలన్నారు. గ్రామంలో పారిశుద్ధ్యం లోపించకుండా చూసుకోవాలన్నారు. ఆమె వెంట సచివాలయ సిబ్బంది ఉన్నారు.

## అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ ను సత్కరించిన రాష్ట్ర డైరెక్టర్



**ఒంటిమిట్ట అక్టోబర్ 21 పల్లె వెలుగు ప్రతినిధి:** రాజంపేట పట్టణంలో సరస్వతి విద్యా మందిర్ పాఠశాల ప్రారంభోత్సవానికి విచ్చేసిన కేంద్ర రైల్వే బోర్డు చైర్మన్ అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ మండల తెలుగుదేశం పార్టీ నాయకులు కలిసి గజమాల తో సత్కరించడం జరిగింది విద్యా మందిర్ భవన నిర్మాణాలకు 20 లక్షల రూపాయలు ఎంపీ నిధులు కింద మంజూరు చేసిన సీఎం రమేష్ ను పాఠశాల యజమాన్యం ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఒంటిమిట్ట మండలం టిడిపి సీనియర్ నాయకులు మామిలేశ్వరయ్య, యువ నాయకుడు వినోద్ రెడ్డి, కృషా?రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## ఉదయగిరి నియోజకవర్గంలో రేపు... మంత్రివర్యులు శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి గారి పర్యటన కార్యక్రమాలు...



**నెల్లూరు అక్టోబర్ 21 ( పల్లెవెలుగు జిల్లా బ్యూరో )** నెల్లూరు జిల్లా లో ఉదయగిరి నియోజకవర్గం లో రేపు (అనగా తేదీ 22 అక్టోబరు 2025 బుధవారం ఉదయం 11 గంటలకు.. వింజమూరు మండలం.. గుండెమడకల గ్రామంలో శ్రీశ్రీశ్రీ సీతారామ స్వామి వారి దేవస్థానం నందు ఒక కోటి రూపాయల టిటిడి శ్రీవాణి ట్రస్ట్ నిధులతో చేపట్టనున్న పలు అభివ ృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తారు. అనంతరం మధ్యాహ్నం 1. 30 ని" లకు నర్రవాడలో వెలసి ఉన్న శ్రీ వెంగమాంబ అమ్మవారి దేవస్థానం సందర్శిస్తారు. ఈ కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు శ్రీ కాకర్ల సురేష్ గారితో కలిసి పర్యటిస్తారు... (మంత్రివర్యులు శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి గారి క్యాంప్ కార్యాలయం, నెల్లూరు)??

# తిరుమలశెట్టి లక్ష్మీ నాయుడు కుటుంబానికి పరిహారం ప్రకటించిన ప్రభుత్వం

### రాష్ట్ర హోం – విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి అనిత వంగలపూడి



**నెల్లూరు. అక్టోబర్ 21( పల్లెవెలుగు జిల్లా బ్యూరో** నెల్లూరు జిల్లా గుడ్లూరు మండలం దార్కానిపాడు గ్రామంలో హత్యకు గురైన తిరుమలశెట్టి లక్ష్మీ నాయుడు కుటుంబానికి ప్రభుత్వం పరిహారం ప్రకటించినట్లు రాష్ట్ర హోం – విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి అనిత వంగలపూడి తెలిపారు. మంగళవారం రాష్ట్ర సచివాలయం ప్రచార విభాగంలో రాష్ట్ర పురపాలక %డ% పట్టణాభివ ృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణతో కలసి ఆమె పాత్రికేయులతో మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ ఘటనను తీవ్రంగా ఖండిస్తూ సమగ్ర దర్యాప్తుకు ఆదేశించడం జరిగిందన్నారు. ఇదే విషయంపై నేడు రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి సమగ్రంగా చర్చించి బాదిత కుటుంబానికి పరిహారాన్ని ప్రకటించడం జరిగిందన్నారు. ఈ ఘటనలో మరణించిన తిరుమలశెట్టి లక్ష్మీ నాయుడు భార్యకు 2 ఎకరాల భూమి, రూ.5 లక్షల నగదు పరిహారాన్ని ప్రకటించారన్నారు. వారి ఇద్దరు పిల్లలకు 2 ఎకరాల చొప్పున భూమి, రూ.5 లక్షల చొప్పున ఫిక్సుడ్ డిపాటిజ్ చేయాలని ఆదేశించడం జరిగిందన్నారు. ఆ ఇద్దరు పిల్లలను చదివించే బాధ్యతను కూడా ప్రభుత్వం తీసుకుంటుందన్నారు. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడ్డ పవన్, భార్గవ్ లకు కూడా ప్రభుత్వం పరిహారం ప్రకటించడం జరిగిందని ఆమె తెలిపారు. మ ృతుని సొంత తమ్ముడైన పవన్‌కు 4 ఎకరాల భూమి, రూ.5 లక్షల నగదుతో పాటు ప్రభుత్వమే వైద్య ఖర్చులు భరిస్తుందని ఆమె తెలిపారు. అదే విధంగా భార్గవ్‌కు రూ.3 లక్షల నగదు, ఆసుపత్రి ఖర్చులు చెల్లించాలని ముఖ్యమంత్రి ఆదేశించినట్లు ఆమె తెలిపారు. ఈ హత్య కేసు విచారణ వేగంగా జరిగేలా ఫాస్ట్ ట్రాక్ కోర్టును ఏర్పాటు చేయాలని, విచారణ వేగవంతంగా జరిగేందుకై ప్రత్యేక పీపీని నియమించాలని ముఖ్యమంత్రి ఆదేశించినట్లు ఆమె తెలిపారు. ఈ హత్యకు కారణమైన నిందితునికి ఎట్టి పరిస్థితిల్లోనూ బెయిల్ రాకుండా చూడాలని, కఠినంగా శిక్షించేందుకు సత్వరమే తగు చర్యలు తీసుకోవాలని పోలీస్ ఉన్నతాదికారులను ముఖ్యమంత్రి ఆదేశించినట్లు ఆమె తెలిపారు. ఈ సంఘటనను రాష్ట్ర ముఖ్యమంత్రి తీవ్రంగా పరిగణిస్తూ వెంటనే రాష్ట్ర స్థాయి కమిటినీ ఏర్పాటు చేయడం జరిగిందని, అందుతో తాను, రాష్ట్ర పట్టణాభివ ృద్ధి శాఖ మంత్రి డా. పి. నారాయణ, తాడేపల్లిగూడెం శాసన సభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ మరియు కందుకూరి శాసన సభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు సభ్యులగా ఉన్నట్లు ఆమె తెలిపారు. ఈ కమిటీ సభ్యులు హత్యకు గురైన తిరుమలశెట్టి లక్ష్మీ నాయుడు కుటుంబ సభ్యులను కలసి పరామర్శించి, ప్రభుత్వ పక్షాన పూర్తి సహాయం అందిస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. ఘటనకు కారణమైన నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని, బాధిత కుటుంబానికి పూర్తి న్యాయం జరుగుతుందని భరోసా ఇవ్వడం జరిగిందని ఆమె తెలిపారు. పోలీసుల కథనం ప్రకారం, నిందితుడు కాకర్ల హరిశ్చంద్ర ప్రసాద్ తన వాహనంతో తిరుమలశెట్టి లక్ష్మీ నాయుడు, పవన్, భార్గవ్ లు ప్రయాణిస్తున్న మోటార్ సైకిల్‌ను రాళ్లపాడు సమీపంలో ఢీకొట్టడం జరిగిందన్నారు. ఈ ఘటనలో లక్ష్మీ నాయుడు అక్కడికక్కడే మ ృతి చెందగా, పవన్, భార్గవ్ లు తీవ్రమైన గాయాలు పాలవ్వడం జరిగిందన్నారు. బాదితుని సొంత తమ్ముడైన పవన్ వెన్నుపూస పూర్తిగా దెబ్బతిందని, నడవలేని స్థితిలో ఉన్నాడని ఆమె తెలిపారు. హరిశ్చంద్ర ప్రసాద్, లక్ష్మీ నాయుడు మధ్య ఆర్థిక లావాదేవీల్లో వచ్చిన తేడాల నేపథ్యంలో ఈ ఘటన చోటు చేసుకున్నట్లు ప్రాథమిక దర్యాప్తులో తేలిందన్నారు.

## ఆదోనిలో 'స్వచ్ఛ ఆంధ్ర – స్వర్ణాంధ్ర' కార్యక్రమం

### పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుందాం మున్సిపల్ కమిషనర్ ఎం కృష్ణ
### జెండా ఊపి కార్యక్రమాన్ని ప్రారంభించిన మున్సిపల్ కమిషనర్ ఎం కృష్ణ
### మున్సిపల్ కార్యాలయం, మరియు సచివాలయాల పరిశుభ్రత, అవగాహన ర్యాలీ.




**ఆదోని పల్లె వెలుగు అక్టోబర్ 21** కర్నూలు జిల్లా ఆదోని పట్టణంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వఛ ే ఆంధ్ర – స్వరా?ంధ్ర కార్యక్రమంలో భాగంగా ఈరోజు మున్సిపల్ కమిషనర్ ఎం. క ృష? ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలను ఉత్సాహంగా నిర్వహించారు.?పట్టణంలో స్వఛతే పట్ల అవగాహన కల్పించేందుకు, కార్యాలయాలను పరిశుభ్రంగా ఉంచేందుకు కమిషనర్ ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా, కమిషనర్ ఎం. కృష? స్వయంగా మున్సిపల్ కార్యాలయంలోని అన్ని గదులను పూర్తిగా పరిశుభ్రం చేయించారు. అలాగే, సచివాలయాలను కూడా శుభ్రం చేయించడం జరిగింది. ?ఈ సందర్భంగా, మున్సిపల్ కమిషనర్ ఎం. క ృష? ఆధ్వర్యంలో పారిశుద్ధ్య సిబ్బందితో కలిసి పట్టణంలో అవగాహన ర్యాలీని నిర్వహించారు. ప్రజలకు స్వఛతే, పారిశుద్ధ్యం యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ ఈ ర్యాలీ సాగింది ?పచ్చదనాన్ని పెంచడంలో భాగంగా, మున్సిపల్ ఆఫీస్ చుట్టుపక్కల పరిసరాల్లో మొక్కలు నాటడం జరిగింది. కమిషనర్ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, స్వఛ ే ఆంధ్ర లక్ష్య సాధనకు సహకరించాలని ప్రజలను కోరారు.

# భారీ వర్షాల నేపథ్యంలో నేడు జిల్లావ్యాప్తంగా పాఠశాలలకు సెలవు

### పోలీసు, రెవెన్యూ యంత్రాంగం పూర్తి అప్రమత్తంగా ఉండాలి
### ప్రజల సహాయార్థ కలెక్టరేట్‌లో కంట్రోల్ రూం ఏర్పాటు
### కంట్రోలు రూం నెంబర్లు : 0861 2331261, 7995576699
### జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల

**నెల్లూరు, అక్టోబర్ 21 : ( పల్లెవెలుగు జిల్లా బ్యూరో )** నెల్లూరు జిల్లా లో భారీ వర్షాల నేపథ్యంలో రెవెన్యూ, పోలీసు యంత్రాంగం పూర్తి అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని ఎస్ఆర్ శంకరన్ హాల్లో భారీవర్షాలపై మండలస్థాయి అధికారులతో వీడియో కానారేన్సు సమావేశం నిర్వహించారు. ఈ సందరరేగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్నందున, యంత్రాంగం ఎటువంటి ఇబ్బందులన్కెనా ఎదుర్కొనేందుకు పూర్తి సన్నద్ధతతో ఉండాలని సూచించారు. లోతట్టు ప్రాంత ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు ఏర్పాట్లు చేయాలన్నారు. తీరప్రాంత ప్రజలు, మత్స్యకారులను అప్రమత్తం చేస్తూ ఎవరూ సముద్రంలోనికి వెళ్లకుండా తగిన హెచ్చరికలు జారీ చేయాలన్నారు. సోమశిల ప్రాజెక్టు పరివాహక ప్రాంతాల్లో రెవెన్యూ, పోలీసు అధికారులు గట్టి నిఘా ఏర్పాటు చేయాలన్నారు. అత్యవసర సమయాల్లో ప్రజలకు అందించేందుకు బియ్యం, సరుకులు అందించేందుకు పౌరసరఫరాల శాఖ సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. అధికారులందరూ సమన్వయంతో పనిచేసి వర్ష ముప్పును ఎదుర్కొనేందుకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. నీటి మునిగిన పంట పొలాల ప్రాథమిక నివేదిక సిద్ధం చేయండి : కలెక్టర్‌నీటి మునిగిన పంట పొలాల వివరాలను సేకరించి ప్రాథమిక నివేదిక సిద్ధం చేయాలని వ్యవసాయాధికారులను కలెక్టర్ హిమాన్షు శుక్ల ఆదేశించారు. ఏయే ప్రాంతాల్లో పంట పొలాలు ఎంతమేర నీటమునిగాయో క్షేత్రస్థాయిలో పర్యటించి నివేదికలు అందించాలని సూచించారు.

**నేడు పాఠశాలలకు సెలవు : కలెక్టర్** తుఫాను కారణంగా జిల్లాలో విస్తారంగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ఈ నెల 22న (బుధవారం) అన్ని ప్రభుత్వ, ప్రైవేట్, ఎయిడెడ్ పాఠశాలలు, అంగన్వాడీ పాఠశాలలకు సెలవు ప్రకటించినట్లు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా తెలిపారు. ఈ ఉత్తర్వులను అన్ని రకాల పాఠశాలల యాజమాన్యాలు విధిగా అమలుచేయాలని కలెక్టర్ ఆదేశించారు.

**కలెక్టరేట్‌లో కంట్రోలు రూం ఏర్పాటు : కలెక్టర్** భారీ వర్షాల ద ృష్ట్యా ప్రజలకు అత్యవసర సేవలు అందించేందుకు కలెక్టరేట్‌లో కంట్రోలు రూంను ఏర్పాటుచేసినట్లు కలెక్టర్ తెలిపారు. వర్షాల వలన ఇబ్బందులు తలెత్తితే కంట్రోలు రూం నెంబర్లు : 0861 2331261, 7995576699 నెంబర్లకు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. కంట్రోలు రూంలో 24 గంటలు విధులు నిర్వహించేలా సిబ్బందికి ఉత్తర్వులు జారీ చేసినట్లు చెప్పారు. ఈనెల 21వ తేదీ నుంచి 25వ తేదీ వరకు 24 గంటల పాటు ఈ కంట్రోలు రూం పనిచేస్తుందని తెలిపారు. ఈ వీడియో కానారేన్సులో అన్నిశాఖల జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు. ( జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి కార్యాలయం, నెల్లూరు వారిచే జారీ చేయడమైనది )

## భారీ వర్షంతో నేలకొరిగిన వరి.!

**వెల్దండ, అక్టోబర్ 21 పల్లె వెలుగు దినపత్రిక :** వెల్దండ మండలంలో మంగళవారం మధ్యాహ్నం కురిసిన భారీ వర్షానికి వరి పంట నేలకొరిగింది. దీంతో దిక్కుతోచక రైతులు ఆందోళన చెందుతున్నారు. ఏడాది రైతులు లక్షలాది రూపాయలు నష్టపోవాల్సి వచ్చింది. వంట సాగు చేయడానికి భారీగా ఖర్చు వచ్చిందని, నోటికాడికి వచ్చిన పంట నేల కోరిందని రైతులు లబోదిబోమంటున్నారు. మండలంలోని రాచూరు, బొల్లంపల్లి, చెదురుపల్లి, తిమ్మినేనిపల్లి, బైరాపూర్ గ్రామాలలో వరి పంట భారీగా దెబ్బతింది. వారం రోజుల్లో వారిపై కోతకొస్తుందనే సమయంలో హర్షప్ నీటిలో మునిగిపోయాయని రైతులు అంటున్నారు. ఏటా ఇదో తంతుగా మారిందని , కానీ రైతులకు ఎలాంటి సహాయం అందడం లేదని వాపోతున్నారు. అధికారులు స్పందించి పంటలకు నష్టపరిహారం అందించాలని రైతులు కోరుతున్నారు.



## భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండండి సబ్ ఇన్స్పెక్టర్ ప్రణయ్ కుమార్ రెడ్డి



**ఒంటిమిట్ట అక్టోబర్ 21 పల్లె వెలుగు ప్రతినిధి:** భారీ వర్షాలు నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వాగులు, వంకలు నదులు దగ్గరికి ఎవరు వెళ్లవద్దని ఎస్సై ప్రణయ్ కుమార్ రెడ్డి ఒంటిమిట్ట మండల ప్రజలకు తెలిపారు. ముఖ్యంగా విద్యుత్ స్తంభాలు వ ృక్షాలు, పాత గ ృహాల ప్రక్కన ఎవరు కూర్చోవద్దని తెలిపారు పెన్నా నది సరిహద్దుల ప్రాంతాల వద్ద అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు %బా×% ప్రణయ్ కుమార్ రెడ్డి సూచించారు.

## రైతు సోదరులకు దీపావళి శుభాకాంక్షలు తెలిపిన మండల వ్యవసాయ అధికారి మారెడ్డి వెంకట క్రిష్ణారెడ్డి.

**జమ్మలమడుగు అక్టోబర్ 21** జమ్మలమడుగు పట్టణంలో దీపావళి పండుగ సందరరేగా బాణా సంచా కాల్చి పండుగ వేడుకలు జరుపుకున్నట్లు మండల వ్యవసాయ అధికారి మారెడ్డి వెంకట క్రిషా?రెడ్డి తెలిపారు.ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ తన సతీమణి రాధ మరియు కూతురు యమ్ వి దివ్య శ్రీ తో కలసి దీపావళి వేడుకలను జరుపుకున్నట్లు తెలిపారు.ముందుగా రైతు సోదరులకు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. ఈ దీపావళి పండుగ ప్రతి రైతు ఇంట్లో వెలుగుల కాంతులు నింపాలి అన్నారు.అలాగే ప్రతి రైతు పాడి పంటలతో సమ ృద్ధిగా, సుఖ సంతోషాలతో, వారి కుటుంబాల్లో దీపావళి వెలుగుల మాదిరి ధాన్యపు రాశులు విరజిల్లాలి అన్నారు. పండించిన ధాన్యపు ఉత్పత్తులకు మంచి ధర పలకాలి అని ఆయన కోరారు.

